

2వ పేజీలో...

## రామయ్య భక్తులకు శుభవార్త !

-ఆన్‌లైన్ సేవలను ప్రారంభించిన దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

గురువారం 23, నవంబర్ 2023 16 పేజీలు




# రెడ్ అలర్ట్

ఎన్నికలు బహిష్కరించాలంటూ మావోయిస్టుల పిలుపు

పోస్టర్లు, లేఖల ద్వారా విస్తృత ప్రచారం

మావోయిస్టుల హెచ్చరికల నేపథ్యంలో

అప్రమత్తం అయిన పోలీసులు

ముమ్మర కూబింగ్

సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా కట్టుదిట్టం

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తాం : చర్ల సిఐ రాజగోపాల్



2 లో..

చర్ల ప్రభాతవార్త: ఐదు రాష్ట్రాలలో జరగనున్న బూటకపు ఎన్నికలను బరిష్కరించాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో మన్యంలో హై అలర్ట్ ప్రకటించారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర కమిటీ పేరిట మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో వాల్ పోస్టర్లు, బ్యానర్లు, పత్రికా ప్రకటనల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సమయంలో మావోయిస్టులు అలజడులకు పాల్పడవచ్చన్న నిఘా వర్గాల సమాచారం మేరకు పోలీసులు అప్రమత్తం అయి నిఘాను కట్టుదిట్టం చేస్తారు. తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అటవీ ప్రాంతాలలో ముమ్మర కూంబింగ్ నిర్వహిస్తున్నారు. మావోయిస్టు చర్యలను ధీటుగా ఎదుర్కొనేందుకు ఉమ్మడి రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే ఛత్తీస్‌గఢ్‌లో రెండు విడతలుగా జరిగిన ఎన్నికలు స్వల్ప చెదురు మెదురు ఘటనలు మినహా పెద్దగా అలజడులు చోటు చేసుకోలేదు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. మునుపెన్నడూ లేని విధంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఓటింగ్ శాతం పెరగడం గమనార్హం. దీంతో అక్కడి పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.

2వ పేజీలో...



16వ పేజీలో...

## టెండర్ ప్రక్రియపై ప్రతిష్టంభన

తక్కువ కోడ్ చేసిన వారికి అవకాశమిస్తారా

ఆయిల్‌ఫెడ్ నియమావళికి ప్రమాణమేమి

అశ్వారావుపేటలో ఎల్-I బిడ్డర్ నిరసన

డబ్బు ఆదా చేయాలంటున్న రైతు సంఘాలు

అంతా పారదర్శకమే అంటున్న ఫెడరేషన్

## హోం ఓటింగ్‌లో 107 మంది ఓటు వినియోగం



9వ పేజీలో...

# యువకుడి దారుణ హత్య



-హత్యతో ఉలిక్కిపడ్డ బూర్గంపహాడ్ మండలం

-అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన మిర్యాల నవీన్ (23) మంగళవారం అర్ధరాత్రి హత్య చేయబడ్డాడని సంఘటన తెలిసి ఒక్కసారిగా బూర్గంపహాడ్ మండలం ఉలిక్కిపడింది. మృతుడు ఎస్సీ కాలనీకు చెందిన మిర్యాల నవీన్ (23)గా గుర్తించారు. దీంతో స్థానికులు కుటుంబసభ్యులకు, పోలీసులకు సమాచారం




## జిల్లాలో 1,01,876 మందికి ఎపిక్ కార్డులు జారీ చేశాం

- పోలింగ్ నిర్వహణకు విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ అందించాం

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రియాంక ఆల

16వ పేజీలో...

# రెడ్ అలర్ట్

(మొదటి పేజీ తరువాయి..)

-ఎన్నికలను బహిష్కరించండి

బూటకపు ఎన్నికలు బహిష్కరించాలని మావోయిస్టు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ పేరిట మంగళవారం ప్రతికలకు ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే డివిజన్ జిల్లా కమిటీల పేరిట వివిధ ప్రాంతాలలో పోస్టర్లు వేసిన మావోలు అటవి ప్రాంత గ్రామాలలో నివసించే ఆదివాసీలకు ఎన్నికలను బరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిసింది. గ్రామాలలో సభలు సమావేశాలు నిర్వహించి ప్రచారం చేసినట్లు సమాచారం. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని ఓట్ల కోసం గ్రామాలకు వస్తే తన్ని తరమాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీలను నిలదీయాలని అన్నారు. ఓట్ల కోసమే గ్రామాలకు వస్తున్నారు తప్ప సమస్యల పరిష్కారం కోసం కాదని ప్రచారం నిర్వహించారు.

-అప్రమత్తం అయిన పోలీసులు.. నిఘా కట్టుదిట్టం

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో ఏజన్సీ ప్రాంతంలో పోలీసులు అప్రమత్తం అయ్యారు. మావోయిస్టుల ఎన్నికల బహిష్కరణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు ఎన్నికల సమయంలో ఎటువంటి అలజడులకు ఆస్కారం లేకుండా నిఘాను కట్టుదిట్టం చేసారు. గ్రేహౌండ్స్ బలగాలతో అడవులను జల్లెడ పడుతూ పగలు, రాత్రి సమయంలో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. మరో పక్క వివిధ రాజకీయ పార్టీలు ప్రచారం పేరుతో అటవి ప్రాంతాల గ్రామాలకు వెళ్లకుండా వారికి హెచ్చరిస్తూ పలు సూచనలు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో హిట్ లీస్టులో ఉన్న నేతలను గ్రామీన ప్రాంతాలు వీడి మైదాన ప్రాంతాలకు వెళ్లాలని తాకీదులు ఇస్తున్నారు. వారి కదలికలపై నిఘా వేసారు. ఇప్పటికే పలువురిని హెచ్చరించినట్లు తెలిసింది. తమ వేగుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ ఆదిశగా అడుగులు వేస్తున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ఉంజుపల్లి తిప్పాపురం గ్రామాలలో ఈ దఫా ఓటింగ్ కేంద్రాలు ఏర్పాటు చెయ్యడంతో ఆయా ప్రాంతాలపై నిఘా మరింత పెంచారు. ఛత్తీస్‌ఘఢ్ తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో ఎటువంటి అలజడులకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి అందుకు అనుగుణంగా ముందుకు సాగుతున్నారు.

-ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తాం: చర్ల సీఐ రాజగోపాల్

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలను ఏజెన్సీ ప్రాంతంలో పకడ్బందీగా నిర్వహిస్తామని సిఐ రాజగోపాల్ అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఎన్నికల నిర్వహణపై ఆయనను ప్రభాతవార్త అడగగా ఈ విధంగా స్పందించారు. ఈ దఫా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పి వినీత్, ఓఎస్‌డి సాయి మనోహర్, ఏఎస్‌పి పరితోష్ పంకజ్ ఆదేశాలు, సూచనల మేరకు నడుచుకుంటు విధులు నిర్వహిస్తున్నామని, మారుమూల గ్రామాల ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని అన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిర్వహణకు సహకరించాలని, ఎటువంటి అలజడులు జరిగినా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సహకరించాలని అన్నారు.

# రామయ్య భక్తులకు శుభవార్త !

-ఆన్‌లైన్‌లో వైకుంఠ ఏకాదశి ఉత్తరద్వార దర్శనం సెక్టార్ టిక్కెట్లు

-ఆన్‌లైన్ సేవలను ప్రారంభించిన దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి భక్తులకు దేవస్థానం అధికారులు శుభవార్తను వెల్లడించారు. దేవస్థానంలో డిశంబర్ 12వ తేదీ నుండి వైకుంఠ ఏకాదశి మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగనున్న విషయం విధితమే. ఈ ఉత్సవాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉత్తర ద్వార దర్శనాన్ని వీక్షించడానికి టిక్కెట్లు ఎలా పొందాలో తెలియక భక్తులు సతమతమవుతున్న తరుణంలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అధికారులు టిక్కెట్లను ఆన్‌లైన్‌లలో పొందుపరిచారు. ఈ ఆన్‌లైన్ సేవలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి బుధవారం ప్రారంభించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ .. ఉత్తర ద్వార దర్శనమును దర్శించాలనుకునే భక్తులు రూ.2000,రూ.1000,రూ,500,రూ.250ల విలువ గల సెక్టార్ టిక్కెట్లు ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ప్రత్యక్షముగా ఉత్తరద్వార దర్శనమునకు హాజరు కాలేని భక్తుల సౌకర్యార్థమై పరోక్ష సేవలకు గాను రూ.2000, రూ.1000ల విలువ గల టిక్కెట్లను ఆన్‌లైన్ పొందుపరచడం జరిగిందన్నారు. కావున భక్తులు హెచ్‌టీటీపీఎస్:// భద్రాద్రిటెంపుల్. తెలంగాణ.జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా బుధవారం ఉదయం 11 గంటల నుండి బుకింగ్ సదుపాయం కల్పించబడిందని తెలియజేశారు. ఆన్‌లైన్ నందు టిక్కెట్లు బుక్ చేసుకున్న భక్తులు డిశంబర్ 13 ఉదయం 11 గంటల నుండి డిశంబర్ 23వ తేదీ ఉదయం 5 గంటల వరకు దేవస్థాన తానీషా కళ్యాణ మండపం కార్యాలయం (సీఆర్‌వో) నందు ఒరిజినల్ టిక్కెట్లు పొందవచ్చునని తెలియజేశారు. కావున భక్తులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె సూచించారు.

# జిల్లాలో 1,01,876 మందికి ఎపిక్ కార్డులు జారీ చేశాం



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 22 - ప్రభాతవార్త:

జిల్లాలో ఉన్న 1098 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న 1,18,990 మందికి ఎపిక్ కార్డులు జారీ చేయాల్సి ఉండగా 1,01,876 మందికి కార్డులు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల అన్నారు. పోలింగ్ నిర్వహణకు విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి సన్నద్ధంగా ఉన్నట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమీషనర్ నితీస్‌వ్యాస్ శాసనసభ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ, పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలు కమీషనింగ్, ఇంటి నుంచి ఓటుహక్కు సేకరణ పోలింగ్ సిబ్బందికి శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 9,66,439 మంది ఓటర్లలో బుధవారం 8,92,352 మంది ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, 74,087 మందికి గురువారం నాటికి సమాచార స్లిప్పులు పంపిణీ చేస్తామని అన్నారు. ఎపిక్ కార్డులు త్వరితగతిన పంపిణీ చేసేందుకు అదనపు బూత్ స్థాయి అధికారుల బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు అన్నారు. జిల్లాలోని ఇల్లెందు, పినపాక, కొత్తగూడెం నియోజకవర్గాల పరిధిలో 2 బ్యాలెట్ యూనిట్లను వినియోగిస్తున్నామని, రెండవ బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని, ఈవీఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ శుక్రవారం వరకు పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలోదివ్యాంగులు, 80 ఏండ్లు పైబడిన వయోవృద్ధులకు ఇంటి నుంచి ఓటుహక్కు వినియోగానికి 725 మంది ధరఖాస్తు చేసుకోగా 21వ తేదీ నుంచి ప్రారంభించామని అన్నారు. బుధవారం వరకు 646 మంది వినియోగించుకున్నారని, మిగిలిన 79 మందికి 25వ తేదీ వరకు పూర్తి చేస్తామని అన్నారు. హోం ఓటింగ్ నిర్వహణకు పినపాకలో 13, ఇల్లెందులో 5, కొత్తగూడెంలో 5, అశ్వారావుపేటలో 7, భద్రాచలంలో 5 మొత్తం 35 బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో వెబ్‌కాస్టింగ్ నోడల్ అధికారి సులోచనారాణి, ఎన్నికల తహసీల్దార్ దారా ప్రసాదు‌లు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియాకు సెలక్టయిన విద్యార్థులు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 22 :





తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల మణుగూరు విద్యార్థులు రెజ్లింగ్, బాక్సింగ్ విభాగంలో ఆల్ ఇండియా పోటీలకు సెలక్ట్ అయ్యారు. ఈ నెల 14, 15 తేదీల్లో హైదరాబాద్ జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏడవ ఎలైట్ ఇంటర్ డిస్ట్రిక్ చాంఫియన్ నిర్వహించారు. ఈ పోటీల్లో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల మణుగూరుకు చెందిన ఎస్.శ్రీహరి పాల్గొని 75-85 కేజీల విభాగంలో బ్రాంజ్ మెడల్(తృతీయ స్థానం) సాధించారు. ఈ నెల 20,21న హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సెలక్షన్స్ నిర్వహించగా కాకతీయ యూనివర్సిటీ రెజ్లింగ్‌లో ఆల్ ఇండియా, బాక్సింగ్‌లో సౌత్ వెస్ట్ కాకతీయ యూనివర్సిటీ తరుపున పాల్గొనుటకు మణుగూరు డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఆయా విభాగాల నందు ఆల్ ఇండియా పోటీలకు రెజ్లింగ్‌లో ఎ.బానుప్రకాష్, బాక్సింగ్‌లో ఎస్.శ్రీహరిలు సెలక్టయినట్లు ప్రిన్సిపాల్ జి.స్వప్నకుమారి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా సెలక్టయిన విద్యార్థులను ప్రిన్సిపాల్ జి.స్వప్నకుమారి, వైస్ ప్రిన్సిపాల్ బి.సుజాత, ఫిజికల్ డైరెక్టర్ ఎం.రాకేష్‌లతోపాటు అధ్యాపకులు అభినందించారు.

# యువకుడి దారుణ హత్య



(మొదటి పేజీ తరువాయి..)

అందించారు. హుటాహుటిన ఎస్సై రాజ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుని వివరాలను సేకరించి మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం బూర్గంపహాడ్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు ఆఫ్రీద్ నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో చికెన్ కొట్టు వ్యాపారం నిర్వహిస్తున్నాడని, అదే గ్రామానికి చెందిన మృతుడు మిరియాల నవీన్ (23) రోజువారీ కూలీ పని చేస్తుంటాడని, మృతుడు అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో సన్నిహితంగా మెలుగుతుండేవాడని, అది నచ్చని నిందితుడు పలుమార్లు మృతుడితో గొడవ పడ్డాడని అయినప్పటికి మృతుడు మహిళతో సంబంధం కొనసాగిస్తుండడంతో కక్ష్య పెంచుకుని పథకం ప్రకారం నవీన్ మంగళవారం రాత్రి తన ఇంటి ముందు నుండి వెళ్తుండగా నిందితుడు పక్కనున్న గడ్డ పలుగుతో ఒక్కసారిగా తలపై బలంగా కొట్టడంతో తల ఛిద్రమై రక్తపు మడుగులతో అక్కడికక్కడే మృతుడు చనిపోయాడని తెలిపారు. మృతుని అన్న మిర్యాల నాగేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. కాగా నిందితుడు పరారీలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

-గ్రామంలో విషాధఛాయలు

హత్య ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా విషాధచాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోధనలు పలువురిని కంటతడి పెట్టించాయి. ప్రభుత్వ వైద్యశాల వద్ద బుధవారం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని గ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహిం చారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# అణుగారిన వర్గాలను అణతొక్కిన కెసిఆర్: డా.కె.వి.కె





ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి కెసిఆర్ అణుగారిన వర్గాల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని బిసి,ఎస్సీ, ఎస్‌టి, మైనార్టి ప్రజాసంఘాల సంఘం జిల్లా కన్వీనర్, తెలంగాణా ఉద్యమకారుల ఫోరమ్ స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణా రావు అన్నారు. బుధవారం ఆయన జిల్లాలో వివిధ నియోజకవర్గాల్లోని తెలంగాణా ఉద్యమ కారులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన సత్తుపల్లిలో మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ సారి ఎన్నికల్లో ఉద్యమకారులంతా కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపుని చ్చారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ డాక్టర్ కృష్ణారావును కలిసి కాంగ్రెస్ అభ్యర్థులకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మద్దతుగా ప్రచారం నిర్వహించడంపై కృతజ్ఞ తలు తెలిపారు. డాక్టర్ కెవికెను ఆయన ఘనంగా సత్కరించారు. కెసిఆర్ పదేళ్లగా నిరుద్యోగు లను అణతొక్కాడాన్నారు., ఉద్యోగాల కోసం ఆస్తులు కుదవపెట్టి కోచింగ్ సెంటర్‌ల్లో చదువుకున్న వారికి ఉద్యోగ నియామకాలు జరగక, అసలు పోటీ పరీక్షలే జరపకుండా, జరిపినా వాటిని రద్దు చేసి నిరుద్యోగులను దారుణంగా కెసిఆర్ మోసం చేశాడని ధ్వజమెత్తారు.

**పొంగులేటికి మద్దతుగా ప్రచారం**

పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మద్దతుగా బుధవారం ఉద్యమకారుల ఫోరమ్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో డాక్టర్ కెవికె మాట్లాడుతూ నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న నాలుగు మండలాల్లోని ఉద్యమకారులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అందరూ నమ్మినట్లుగానే పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా కెసిఆర్‌ను నమ్మి మోసపోయి ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరారన్నారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణ రాష్ట్రానికి వచ్చి రాష్ట్రం అభివృద్ధికి ఆరు గ్యారెంటీ పథకాలు ప్రకటించారని, వాటి ద్వారా ప్రజలు లబ్ధి పొంది తద్వారా రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారని చెప్పారని, వారు చెప్పిన పథకాలు ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారులు అందరూ కాంగ్రెస్ విజయానికి పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాల్లో భూక్యా రాంబాబునాయక్, శ్రీనివాస్‌నాయక్, భట్టు రాజేందర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు ఎస్‌డి సైదా, పిడమర్తి రాజేష్, పెరుగు బిక్షం, బెల్లం నాగేశ్వర రావు, యాదగిరిచారి, సంగయ్య, సైదులు, దొడ్డా శ్రీనివాసరెడ్డి, షేక్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ దళిత ద్రోహి : మదిగ జేఏసీ అధ్యక్షుడు రవి

ఇల్లందు,అర్బన్,నవంబర21, ప్రబాతవార్త:

మాదిగలను అన్ని రంగాల్లో ఎదగకుండా అణిచివేసిన దళిత ద్రోహి ముఖ్యమంత్రి కేసీఆర్,మాదిగ వ్యతిరేఖ పార్టీ బిఆర్ఎస్ అని మాదిగ జేఏసీజిల్లా అధ్యక్షుడు అదూరి రవి ఆరోపించారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,దళితుడిని ముఖ్యమంత్రి చేస్తా అని,దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి ఇస్తామని,దళిత బంధు ఇస్తామని మాట ఇచ్చి మోసం చేసిన ఘనడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.దళితడైన రాజయ్యకు ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చి అయన పై తప్పుడు ఆరోపణలు చేసి అ పదవిని లాగేసుకున్నరన్నారు.దళిత ఉన్నత అధికారులను అవమానిం చటమే లక్ష్యంగపాలన సాగిస్తున్నడన్నారు. ఏదిఏమైన ఇలాంటి దళిత వ్యతిరేఖ పార్టీ,నాయకులను వ్యతిరేకించాలన్నారు.దళితులకు మేలు చేసే పార్టీలను మాదిగసోదరులు ఆదరించాలన్నారు.

## పట్టుబడిన టీవి దొంగలు



ఇల్లందు,అర్బన్,నవంబర21, ప్రబాతవార్త:

ఈ నెల 15వ తేదిన పట్టణంలోని జేబిఎస్ పాఠశాలో దొంగతనం చేసిన దొంగలను పోలీసులు పట్టుకున్నారు.ఈ మేరకు బుధవారం వారిని సీఐకరుణాకర్ విలేకర్ల ముందు ప్రవేశపెట్టారు.పాఠశాలలో రూ.5లక్షల విలువ చేసే డిజిటల్ టీవి,నల్లా రవీందర్,ఆకాస్ పాసీ,జీవన్‌పాసీలు దొంగిలించినట్లుతెలిపారు.వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఏలసుందర్

దేవరుప్పుల, నవంబరు 22 ప్రభాతవార్త :

మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన ఏడెల్లి సునీత, చిలువేరు శ్రావణ్‌కుమార్ అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించగా బుధవారం బీఆర్ఎస్ మండల నాయకుడు ఏలసుందర్ మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు వేర్వేరుగా బాధిత కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. రూ.5వేలు ఆర్థికసాయంను అందచేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బజ్జూరి అశోక్, ఏఎంసీ వైస్‌చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి, పీఏసీఎస్ డైరెక్టర్ ఇరుకుల సతీష్, బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు దేవరాజు, వంగాల యాకయ్య, వంగాల చిరంజీవి, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## పెరిగిన భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం

**-రూ.1,29,11,374లు వచ్చినట్లు వివరించిన ఈవో**



భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలోని హుండీలను బుధవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో దేవస్థానం ఆవరణంలోని చిత్రకూట మండపంలో సిబ్బంది హుండీలను తెరిచి అందులో వచ్చిన నగదును లెక్కించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ .. శ్రీస్వామి వారి హుండీ ఆదాయం ఈ సారి పెరిగిందని, చివరి సారిగా హుండీని 58 రోజుల క్రితం లెక్కించడం జరిగిందని అన్నారు. వచ్చిన హుండీ ఆదాయం రూ.1,29,11,374లు వచ్చినట్లుగా



వెల్లడించారు. హుండీలలో నగదు రూ.1,23,55,316లు వచ్చాయని, అన్నదానం నిమిత్తం రూ.1,17,940లు విరాళాలు వచ్చాయని, అదేవిధంగా గోశాల నిమిత్తం రూ.60,130లు వచ్చాయని వెల్లడించారు. అదేవిధంగా ఇతర దేశాల నుండి వచ్చిన కరెన్సీ విలువ రూ.3,77,988లు సమకూరాయని అన్నారు. ఇతర దేశాల నుండి వచ్చిన కరెన్సీలలో యూఎస్ డాలర్స్ 380,సింగపూర్ డాలర్స్ 04, కెనడా డాలర్స్ 10, నేపాల్ రూపీస్ 10,మలేషియా రింగిట్స్ 11,యూఏఈ థిరామ్స్ 65, కాంబోడియా రీస్ 500లు సమకూరాయన్నారు. అదేవిధంగా 101 గ్రాముల బంగారం, 1 కేజీ వెండి కూడా సమకూరాయని, పాత నగదు అయిన రూ.2000వేల నోట్లు 10 ఉన్నట్లు వెల్లడించారు. దేవస్థాన అధికారులు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## కామేపల్లిలో వైభవంగా ప్రారంభమైన కార్తీక మాస ఏకాదశి ఉత్సవాలు



కామేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లిలోని శివాలయంలో కార్తీక మాస ఏకాదశి ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఆలయంలో శివునికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు, పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఉత్సవాల్లో భాగంగాశివనామ ఏకాహం ను భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు సాయి రామకృష్ణ,నరసింహాశర్మ, మహంకాళి రామనర్సయ్య,కేసగాని నాగయ్య,బైరోజు శ్రీనివాసాచారి,నాగుబండి హనుమంతరావు,గొట్టుపర్తి నాగభూషణం,సాంబశివరావు,మేకల నాగేష్,కోటగిరి రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా స్వామ్యానికి పునాది ఓటు




కామేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:

ప్రజా స్వామ్యానికి పునాది ఓటు అని ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి అన్నారు.ఓటు హక్కు వినియోగం ప్రాధాన్యతను చాటుతూ కామేపల్లి పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్ సారధ్యంలో బుధవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ప్రధాన సెంటర్‌లలో ప్రత్యేకంగా వాల్ రైటింగ్ ద్వారా ప్రచారం నిర్వహించారు. వాల్ పెయింటింగ్స్ ద్వారా నిర్వహించిన ప్రచార కార్యక్రమాన్ని ఎంపిడివో పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడే ఏ ఒక్క అవకాశాన్నిమనం వదలకూడదని ఓటు కూడా అలాంటి ఒక అవకాశమే అన్నారు.ఓటు హక్కును పొందడం ప్రతి పౌరుని బాధ్యత అన్నారు.ఒక్క ఓటు చరిత్ర గతిని మారుస్తుందని,ఒక్కఓటు మన భవితను మారుస్తుందన్నారు.నా ఒక్క ఓటుతో ఏమవుతుందిలే అని నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు.ఓటే ప్రజా స్వామ్యానికి బలం అని పేర్కొన్నారు.ఓటు వేసి బాధ్యతను నెరవేర్చాలని కోరారు.అనంతరం ఎంపిడివో 222,228,229 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పెయింటర్ కేసగాని రాము,జిపి ఉద్యోగులు,గ్రామస్తులు పాల్గొన్నారు.


**ANNEXURE-47**
**FORAMATS C-1 TO C-8 and CA**
**FORMAT C-1**
*(for Candidate to Publish in Newspapers, TV)*

**Declaration about Criminal Cases:-**
(As per the Judgement Dated 25th September 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr).
Name and address of candidate:
Name of Political Party: **BHARAT RASHTRA SAMITHI**
*(Independent candidates should write "Independent" here)*
Name of the Election: **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY**
Name of the Constituency: **115-WYRA (ST)**
I, **BANOTH MADANLAL** (Name of Candidate), a candidate for the above mentioned Election declare for Public Information the following details about my Criminal antecedents.

**(A) Pending criminal cases**

| Sl.No. | Name of Court | Case No. and dated | Status of case(S) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Addl. Metropolitan Magistrate Medchal Malkajgiri | PRC-0000246/2022 | | 417, 420, 506, 406 201 R/W 34 of IPC |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl.No. | Name of Court & date (s) of order(S) | Description of office(s) & Punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | | - NA- | |

In the case of election to Council of States of election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.
**Note:**
1. The Particulars regarding criminal cases pending against the candidate shall be in bold letters.
2. The matter in newspaper shall be published in font size of at least 12.
3. Details should be given separately for each case in separate rows.
4. If a Candidate is contesting an election on the ticket of a particular party, he/she is required to inform the party about the criminal cases pending against him/her.
5. The candidate shall report about publishing of declaration regarding criminal cases immediately after such publication to the Returning Officer. In addition, he shall submit a report about publishing of the declaration regarding cases in Format C-4 along with the account of election expenses within 30 days of declaration of result of election. (a) In case of elections to the Lok sabha and the Legislative Assemblies, this shall be submitted to District Election Officer concerned. (b) In case of elections to the Rajya Sabha and the State Legislative Council, this shall be submitted to the Returning Officer concerned.

**This may be Published in Newspapers and TV from the day following the last date for wihtdrawal of candidature and up to two days before the date of poll.**





## పర్ణశాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్యను గెలిపించాలని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలకా వెంకటరమణారెడ్డి, తెల్లం హరికృష్ణ, కుంజా శ్రీనివాస్ బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్ణశాలలోని పలు దుకాణదారుల వద్దకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుందని ప్రజలకు వివరించారు. అన్ని వర్గాల వారికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావాలని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## సూర్యాస్తమయం సమయంలో కనువిందు చేసే దృశ్యం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం గుర్రవేముల గ్రామసమీపంలో బుధవారం సాయంత్రం సూర్యాస్తమ సమయంలో ఆకాశంలో కనువిందు దృశ్యం చూపరులను ఆకట్టుకుంది. ఆకాశం మేఘావృతమై సూర్యాస్తమించే సమయంలో సూర్యకిరణాలు ముబ్బులపై పడి పొలాల గట్టుపై ఉన్న తాటి చెట్టు ఆకృతి చూపరులను ఆకట్టుకుంది. కనువిందు చేసే దృశ్యాన్ని అనేకమంది తిలకించారు. ప్రభాతవార్త ఆ దృశ్యాన్ని చరవాణిలో బంధించింది.

## అండర్ 14 జిల్లా జట్టుకు క్రాంతి విద్యాలయం విద్యార్థి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి అండర్ 14 బాలుర క్రికెట్ జట్టుకు తమ విద్యార్థి నక్కా రిత్విక్ ఎంపికయ్యాడని క్రాంతి విద్యాలయం పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14 బాలుర క్రికెట్ జట్టు ఎంపికలో నక్కా రిత్విక్ స్థానం సంపాదించాడు. మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ పోటీల్లో 100 మంది విద్యార్థులు ఎంపికలో పాల్గొన్నారని, రిత్విక్ ఈ జట్టులో స్థానం సంపాదించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. గతంలో కూడా పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు వివిధ రకాల రాష్ట్ర, జిల్లా పోటీల్లో ఎంపికైన విషయాన్ని గుర్తు చేశారు. తల్లిదండ్రులు తమ కుమారునికి సహకరించిన పాఠశాల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. రిత్విక్కు ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంటి వద్దకే తపాలా సేవలు:పోస్టల్ ఐపీఏ సుచేందర్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

పోస్టల్ సేవలు, పొదుపు, బీమా సేవలను సద్వినియోగం చేసుకుంటే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఏర్పడుతుందని, ఇంటి వద్దకే పోస్టల్ సేవలను కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా తీసుకొని వస్తుందని పోస్టల్ ఐపీఓ సుచెందర్ అన్నారు. బుధవారం బూర్గంపహాడ్ సబ్ ఆఫీస్‌లో ఆనందరావు సబ్ పోస్ట్ మాస్టర్ అధ్యక్షతన పోస్టల్ డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మండలం నుండి ప్రజలు హాజరయ్యారు. పోస్టల్ శాఖ ద్వారా అందించే సేవలను ఐపీఓ సుచెంధర్ వివరించారు. ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి ఖాతా రూ.250తో ప్రారంభించవచ్చని, 1,50,000 మించకుండా పొదుపు చేసుకోవచ్చన్నారు. వీటితోపాటు టైం డిపాజిట్, రికరింగ్ డిపాజిట్,



మంత్లీ ఇన్కమ్ స్కీం, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఐపిపిబి, ఇన్సూరెన్స్ సేవల గురించి వివరించారు. ప్రతి ఒక్కరికి ఆధార్ తప్పనిసరిగా మారిన నేపథ్యంలో ప్రజల ఇంటి వద్దకే వెళ్లి ఆధార్ సేవలు అందించాలని తపాలా శాఖ నిర్ణయించిందన్నారు. రూ.399 చెల్లిస్తే రూ.10లక్షల ప్రమాద బీమా సైతం పోస్టల్ కార్యాలయాల్లో అందుబాటులో ఉందని తెలియజేశారు. అనంతరం ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. పోస్టల్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలో పోస్టల్ కార్యాలయాలను ప్రారంభించిందని, ఈ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బూర్గంపహాడ్ పోస్ట్ ఆఫీస్ సుమారుగా 90 సంవత్సరాల చరిత్ర కలిగిందని తెలియజేశారు. పోస్టల్ కార్యాలయాల్లో బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని, అకౌంట్ కావాలంటే పోస్ట్ ఆఫీస్‌కి వెళ్లి తీసుకోవచ్చు అన్నారు. అనంతరం పోస్టల్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సత్యనారాయణని సన్మానించారు. ఈ సమావేశంలో ఎంవోలు సుధీర్, పోస్ట్ మ్యాన్ రాజేంద్ర, పోస్టల్ ఉద్యోగులు సరస్వతి, అరుణ, కల్పన, స్నేహ, మౌనిక, పుల్లయ్య, చిట్టి బాబు, కళ్యాణ్, అంజి, పవన్, వంశీ, వినయ్, దేవేందర్, సతీష్, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ కుటుంబానికి జడ్పీటీసీ శ్రీలత రూ.20వేల ఆర్థిక సహాయం



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీలో గల మిర్యాల నవీన్ మరణించిన విషయం తెలిసి వారి నివాసానికి వెళ్లి మృతుడి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పి దహన సంస్కారాల ఖర్చులకు రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు స్థానిక సర్పంచ్ భూక్యా శ్రావణి, ఉపసర్పంచ్ ఎడమ కంటి ఝాన్సీ, గ్రామ కమిటీ అధ్యక్షులు మేడగం శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు గోనెల నాని, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వనదాసు సాలయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బిజ్జం వెంకటరామిరెడ్డి, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, బంధుమిత్రులు తదితరులు నివాళులు అర్పించారు.

## బంజరు చెక్ పోస్ట్ వద్ద ముమ్మర తనిఖీలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఈనెల 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మణుగూరు డీఎస్పి రాఘవేంద్రరావు మొరంపల్లి బంజర చెక్ పోస్ట్ వద్ద బుధవారం ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. వాహనదారులకు పలు సూచనలు చేశారు. ఎక్కువ మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు సరైన ఆధారాలు చెప్పకపోతే సీజ్ చేస్తామని వివరించారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

దేవరుప్పుల, నవంబరు 22 ప్రభాతవార్త

గడప గడపకు కాంగ్రెస్.. పల్లె పల్లెకు ఝాన్సీ యశస్వినిరెడ్డి ప్రచారంలో బుధవారం కామారెడ్డిగూడెం, గొల్లపల్లి, మన్‌పహాడ్, సీతారాంపురం, కడవెండి గ్రామాలలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి పర్యటించారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 15సంవత్సరాలుగా దయాకర్‌రావు పాలకుర్తి ప్రజలను దోచుకున్నారు తప్పితే ప్రజలకు అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయ్యిందన్నారు. 1200మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు చేసుకుంటే ఏ ఒక్క కుటుంబాన్ని కూడా పరామర్శించలేని నీచులు బీఆర్ఎస్ నాయకులు అని అన్నారు. పదిహేను సంవత్సరాలుగా దయాకర్‌రావు భూకబ్జాలకు, అవినీతికి పాల్పడ్డాడు తప్పితే పాలకుర్తి నియోజకవర్గానికి చేసింది శూన్యం అని ఆరోపించారు.

# లయన్స్ కంటి ఆసుపత్రి చరిత్రలో మరో మైలురాయి

వైరా,నవంబర్22,ప్రభాతవార్త:

లేజర్, ఫాకో ద్వారా కంటి శస్త్ర చికిత్సలు వైరాలోని లయన్స్ కాపా గోపాలరావు, ఆదిలక్షినమ లయన్స్ కంటి ఆసుపత్రి నందు లేజర్ ద్వారా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామని కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. కంటి ఆసుపత్రి నందు అడ్వాన్స్ ఫ్యాకో మిషన్ లేజర్ ద్వారా కాట్రాక్ట్ సర్జరీ ద్వారా శుక్లాలు ఆపరేషన్ చేస్తున్నామని, ఆపరేషన్లు, అత్యాధునిక పద్ధతిలో టేరీజియం గ్రాఫ్ ద్వారా చేయబడునని, డిసిఆర్‌డిసిటి ఆపరేషన్ కూడా నిర్వహిస్తున్నామని, గ్లకోమా నీటికాసులు, యాగ్ పియల్ ద్వారా లేజర్ చేయబడునని, కంటి ఆపరేషన్ ద్వారా వచ్చే పొరపి పిసివోను యాగ్



క్యాప్, సీయోట్ని లేజర్ ద్వారా తొలగించడబడతాయని కంటి ఆసుపత్రి నందు, కళ్ళద్దాలతో పాటు విద్యార్థులకు ప్రత్యేక కంటి పరీక్షలు షుగర్ వ్యాధిగ్రస్థులకు డయాబెటిక్ రెటినోపతి, చెకప్ చేస్తారని తెలిపారు. అది తక్కువ ఖర్చుతో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా అనుభవం కలిగిన డాక్టర్ బృందం, డాక్టర్ సిహెచ్.కృష్ణ, చైతన్య డాక్టర్ జి.రవిచంద్ర గౌడ్, డాక్టర్ అయేషా, డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. వైరా శాంతినగర్‌లో ఉన్న లయన్స్ విద్యానగర్ నందు ఉన్న లయన్ ఆసుపత్రి నిర్వాహకులు అడ్మినిస్ట్రేటర్ వుంద్రు శ్యామ్‌బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో కంటి శిబిరాలు నిర్వహించామని ఆయన తెలిపారు. తక్కువ ఖర్చుతో కంటి ఆపరేషన్లు కూడా నిర్వహించామని, దాదాపు కంటి ఆసుపత్రి నందు 30వేలకఉ పైగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించామని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 7గంటల వరకు కంటి ఆసుపత్రిలో పరీక్షలు

## యువత నూతన మానవ నిర్మాణంలో భాగం కావాలి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 22 ప్రభాతవార్త :

యువత నూతన మానవ నిర్మాణంలో భాగం కావాలి అని వీక్షణం సంపాదకులు ఎన్.వేణు గోపాల్ అన్నారు. కేయూ విశ్వవిద్యాలయ ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ఏడవ సెమిస్టర్ విద్యార్థి సబావాట్ హాథీ రామ్ రచించిన “నల్లింకు పెన్ను” పుస్తక ఆవిష్కరణ సమావేశం విశ్వవిద్యా లయ కెమిస్ట్రీ విభాగ సెమినార్ హాల్‌లో బుధవారం నిర్వహించిన పుస్తక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. కవిత్వం అక్షరాల భాష కాదు పద చిత్రాల భాష అని, ప్రతీ ఒక్కరు కవిత్వం రాయగలరు అని, సమాజ గమనంతో కవిత్వం ముడిపడి ఉండాలి అని, జీవిత అనుభవం కవిత్వానికి అవసరమైన దినుసు అని, కవితా రచనకు వయస్సు అడ్డంకి కాదు అని, యువతను ఆ దిశగా అడుగులు వేయడంలో అధ్యాపకులు దారి చూపాలి అని, డిజిటల్ యుగంలో రచనలు చేయడం అభినందనీయం అన్నారు పుస్తక ఆవిష్కర్త, వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ మాట్లాడుతూ ధైర్యం, సాహసం, నిర్భయత్వం, యువత బలాలు కావాలని అన్నారు. రచనల ద్వారా సమాజ రుగ్మతలను ఎత్తి చూపాలని, మంచి పరిణితితో టెక్నాలజీ వినియోగం జరగాలని, కంప్యూటర్ బంధం కాదు, మానవ బంధం అవసరం, యువత అసమానతలను ఎత్తి చూపాలి, సమాజాన్ని అర్థం చేసుకోవాలని అన్నారు.

## యువభారతి సాహిత్య సాంస్కృతిక కళాసమితి సేవలు అభినందనీయం



వంశీ సంస్థల డైరెక్టర్ రామరాజు

మఠంపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త

శ్రీయువ భారతి సాహిత్య సాంస్కృతిక కళాసమితి కళాకారులకు చేస్తున్న సేవలు అభినందనీయమని వంశీ సంస్థల డైరెక్టర్ రామరాజు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయగానసభలో కళావేదిక నుండి అమృతశ్రీవర్షిణి తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు, గాయకులు తమతమ కళలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. మఠంపల్లి మండలకేంద్రానికి చెందిన శ్రీయువ భారతి సాహిత్య సాంస్కృతిక కళాసమితి ఆధ్వర్యంలో అమృతశ్రీవర్షిణి సేవాసంస్థ అధినేత డాక్టర్ రావును స్వరశ్రీ బిరుదు ప్రదానమహోత్సవాన్ని ఘనంగానిర్వహించారు. అనంతరం డాక్టర్ కొండలరావు తెలుగు రా ష్ట్రాల్లో ఆయన షార్ట్ ఫిలిమ్స్ ద్వారా, యూట్యూబ్‌ద్వారా యాంకర్‌గా, సినీ గీతాలాపనలతో, జానపద గీతాలతో అ ద్భుతమైన గానంతో యావత్ ప్రేక్షకులను అలరిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అట్టి వ్యక్తిని సన్మానించుకోవడం సంతోషంగా ఉందని శ్రీయువ భారతి సాహిత్య సాంస్కృతిక కళాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటి పిచ య్యయ అన్నారు. అనంతరం గుంటి పిచ్చయ్యను పలువురు కళాకారులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పరసాపరిమళ ఫౌండేషన్ అధినేత నాగమణి, మల్లెల వెంకటరమణ, కవులు, కళాకారులు, ఆధ్యాత్మికవేత్తలు, ప్రేక్షకులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికకు సహకరించాలి

**గ్రామాల్లో పోలీస్ నిఘా పటిష్టం**

**అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు**

చింతలపాలెం నవంబర్ 22 ప్రభాతవార్త

ఈనెల 30న జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడానికి రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించా లని కోదాడ డీఎస్పీ ప్రకాష్ యాదవ్ సూచించారు. రాష్ట్రంలో ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎని కల దృష్ట్యా బుధవారం మండలపరిధిలోని పీక్లానా యక్‌తండా, కిష్టాపురం గ్రామాలలో సమావేశం నిర్వహించారు. అంతకు ముందు పోలీస్ కేంద్రబలగాలతో గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహించారు. అనం తరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కే ంద్రాల్లో కేంద్రబలగాలు, పోలీసులతో నిఘా పటిష్టం చేస్తామని ప్రజలు ఎలాంటి భయాందోళనలకు ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సమస్యాత్మక అతి సమస్యాత్మక గ్రామా లైన తమ్మవరం, నక్కగూడెం, చింతపాలెం, గుడిమలా పురం గ్రామాలపై పోలీస్ ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ఎవరైనా ఏ పార్టీ వారైనా అల్లర్లు సృష్టి స్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు గమనించి సజావుగా ఎన్నికలు జరిగే విధంగా పోలీస్ సిబ్బందితో సహకరించాలని కోరారు. కోదాడ రూరల్ సిఐ రామకృష్ణరెడ్డి, ఎస్ఐ సైదిరెడ్డి, హెడ్ కానిసేబుల్ కమలాకర్, పోలీస్‌సిబ్బంది, గ్రామస్థులు హాజరయ్యారు.



## రాజాపేటలో గుర్రం యాదగిరి రెడ్డి వర్ధంతి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం కేంద్రంలో గుర్రం యాదగిరి రెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా బుధవారం చిత్రపటానికి పూలమాలలు వేస్తూ కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య పాల్గొని మాట్లాడారు. యాదగిరి రెడ్డి సేవలను గుర్తు చేస్తూ 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న సాధారణ జీవితం గడిపినటువంటి మహా యోధుడు సొంత ఇల్లు లేకుండా సొంత కారు లేకుండా బస్సులలో ప్రయాణిస్తూ ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ పేదల కోసం పనిచేసిన మహాయోధుడు గుర్రం యాదగిరి రెడ్డి ఈనాటి రాజకీయ నాయకులు యాదగిరి రెడ్డి లాంటి వారిని చూసి నేర్చుకోవాల్సిన బాధ్యత ఈనాటి రాజకీయ నాయకులకు అవసరం. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో ఆనాడు వారు చేసిన త్యాగాన్ని గుర్తుచేసుకొని ఇప్పుడు ఎన్నికలలో పాల్గొనే నాయకులు వారి ఆదర్శాలను పునికి పుచ్చుకొని పేద ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఈ ఎన్నికలలో ఆలేరు నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల అభ్యర్థి బీర్ల ఐలయ్య చేతి గుర్తుకు ఓటేయాలన్నారు. ఆలేరు ప్రాంత ప్రజలు, ఓటర్లు, విద్యార్థులు, యువకులు, మహిళలు, కార్మికులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి నిజాయితీ పరుడైన బీర్ల ఐలయ్యను గెలిపించాలని, కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా విజయం కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, గుజ కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.బీ



## పాదయాత్రగా యాదగిరిగుట్టకు వెళ్లిన అయ్యప్ప భక్తులు



రాజాపేట ప్రభాతవార్త: చల్లూరు గ్రామానికి చెందిన అయ్యప్ప మాల ధారణ భక్తులు బుధవారం పాదయాత్రగా యాదగిరిగుట్టకు వెళ్లారు. ఉదయం చల్లూరు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అయ్యప్ప భక్తులు నడుచుకుంటూ సుమారు 15 కిలోమీటర్ల పాటు స్వామి నామస్మరణ చేస్తూ వెళ్లారు. శ్రీ స్వామివారిని దర్శించుకుని భిక్ష అనంతరం తిరిగి చల్లూరుకు చేరుకున్నారు.

## రెండవ రోజు కొనసాగిన విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు

పెన్‌పహాడ్, నవంబర్ 22, ప్రభాతవార్త: మండలంలోని మాచారం గ్రామంలో దాతలు అందించిన కోటి రూపాయల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ రామచంద్రస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం బుధవారం రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా పురోహితులు ఇరువంటి వెంకటరమణ, నరేందర్‌శర్మ బృందంచే ఉదయకాల సమయంలో శ్రీ సీతారామచంద్రస్వామి ధ్వజస్తంబం, నవగ్రహ, రాధాకృష్ణ ముత్యాలమ్మ ప్రతిష్ట మహోత్సవంలో గణపతి పూజ, పంచగవ్య, పంచ అమృత అభిషేకాలు, జలాభిషేకం, గ్రామ బలిహరణ, యజ్ఞం, ధాన్య సప్తాదివాసం కార్యక్రమాలు వేదమంత్రాల మధ్య నిర్వహించారు. హోమాలు శాస్త్రక్తంగా నిర్వహించారు. నేడు విగ్రహాల ప్రతిష్టాపన అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మాల ధారణ గావించిన స్వాములు, గ్రామానికి విచ్చేసిన బంధుమిత్రుల రాకతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ బొల్క బొబ్బయ్య, స్థల దాతలు కందిమల్ల లింగారెడ్డి, కందిమల్ల ప్రతాపరెడ్డి, కుటుంబ సభ్యులు, ఆలయ విగ్రహ దాతలు గ్రంధి వెంకటేశ్వర్లు, ధ్వజస్తంబ దాతలు బొల్క చిన్న పెంటయ్య, మల్లయ్య, కుటుంబ సభ్యులు వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధిన వైభవంగా కార్తీక దీపోత్సవం

మేళ్ళచెరువు నవంబర్ 22 ప్రభాతవార్త

స్థానిక శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం కార్తీక మాసోత్సవాల కార్య క్రమాలలో భాగంగా కార్తీకదీపోత్సవం, కార్తీక దీపారాధనలు, పంచామృత అభిషేకములు, హారతులు, విశేష అర్చనలు, పూజలు, అన్నప్రసాదవితరణ, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాలలో ఆకాశదీపోత్సవములు, కార్తీక దీపారాధనలు, హరిహరులకు కార్తీక దామోదర అభిషేకములు, విశేష అర్చనలు, భజన కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగా యి. ఈ కార్యక్రమాల్లో సాధు సుధాకర్‌శర్మ, కొంకపాక రాధాకృష్ణమూర్తి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సురే ంద్రశర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ముదిరాజుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్**

నేరేడుచర్లటౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ ముదిరాజులకు పెద్దపీట వేయడంతోపాటు ముదిరాజుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలంగాణ ము దిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. నేరేడుచర్లలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రూ.100 కోట్ల నిధులతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తూ 5సంవత్సరాలలో రూ.500 కోట్ల నిధులు ఖర్చుచేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. గత ప్రభుత్వాలు ముదిరాజ్, మత్స్యకార సోదరులను ఓటుబ్యాంక్‌గా మాత్రమే చూసేవారని, సిఎం కెసిఆర్ అలా కాకుండా దూరదృష్టితో మత్స్యకార, ముదిరాజు సోదరులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎంతగానో కృషి చేస్తూ అన్నిరకాల ప్రోత్సాహకాలను అందిస్తున్నారని కొనియా డారు. ఒకప్పుడు చేప పిల్లలను



వేరే రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోనేవారమని కానీ ఇపుడు సిఎం కెసిఆర్ సహకారంతో తెలంగాణ రాష్ట్రంనుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసేస్థాయికి తీసుకుపోయారని అన్నారు. ముదిరాజుల అభ్యున్నతికి కృషి చేస్తున్న బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య, రాష్ట్ర కార్యదర్శి బోళ్ల వెంకట్, మాజీ మున్సిపల్ చైర్మన్ రోశయ్య, పేరబోయిన వీరయ్య, పంగ శ్రీనివాస్, కోల రామస్వామి పాల్గొన్నారు.



## విద్యా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 22 ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవాలని ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ చందా అప్పారావు అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో నాసా ప్రాజెక్టులు తయారు చేయనున్న విద్యార్థులకు కిట్లను అందించి మాట్లాడుతూ చదువుతోపాటు

# అనుష్టాన స్టీమ్ బాత్ న్యాచురోపతి శిక్షణ ప్రారంభం

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో వాసవి భవన్‌లో అనుష్టాన యోగా శిక్షణ కేంద్రం గురూజీ తమ్మర నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న అనుష్టాన స్టీమ్ బాత్ న్యాచురోపతి కేంద్రాన్ని హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి శ్యాంకుమార్ మాట్లాడుతూ నిత్య జీవితంలో యోగా శిక్షణ అవసరమని దాని ద్వారా మంచి ఆరోగ్యం పెరిగి వ్యాధులను దూరం చేస్తుందన్నారు. యోగా గురువు నర్సింహారెడ్డి మాట్లాడుతూ అనుష్టాన స్టీమ్ బాత్ న్యాచురోపతిలో స్టీమ్ బాత్ ద్వారా రక్త ప్రసరణ మెరుగుపడటం, బ్లడ్ ప్రెషర్, ఒత్తిడి నివారణ తగ్గడం, చర్మ సౌందర్యం పెరిగి కీళ్లనొప్పులు తగ్గుతాయన్నారు. అలాగే రోగనిరోధకశక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఎరగాని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు, వీర్లపాటి రమేష్, చక్రాల నాగేశ్వరరావు, యోగా శిక్షణసభ్యులు పాల్గొన్నారు.






## గణేష్ టెంపుల్‌లో జిల్లా ఎస్పీ సతీమణి పూజలు



కొత్తగూడెం, నవంబర్ 22 – ప్రభాతవార్త:
జిల్లా కేంద్రంలోని ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో బుధవరాం ఎస్పీ డాక్టర్ వినీత్ సతీమణి ప్రీతి వినత్ పూజలు చేశారు. కారీనతక మాసం సందర్భంగా శివాలయం అభిషేకంలో పాల్గొని దీపారాధన చేసి దీపాలు వెలిగించారు. పూజల అనంతరం వారికి అర్చక స్వాములు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈవో సులోచన, అర్చకులు పాల్గొన్నారు.

## రేపు సామూహిక క్షీరాబ్ది ద్వాదశి వ్రతం

పాల్వంచ, నవంబర్ 22 – ప్రభాతవార్త:
పవిత్ర కారీనతకమాసాన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో దిపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పాల్వంచలో ఎంతో ప్రతిష్టాత్మకంగా సామూహిక తులసి ఆరాధన, సామూహిక క్షీరాబ్ది ద్వాదశి వ్రతం జరుగుతుందని, ఈ నెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం 6.30 గంటలకు పాల్వంచ భజన మందిరం వద్ద ఈ పూజా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఒక తులసి మొక్క, ఉసిరి మొక్క, పూజా సామాగ్రి అంతా కమిటీ వారే ఉచితంగా అందజేస్తారని, భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని శ్రీమన్నారాయణుని అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

## నేటి నుంచి జిల్లాస్థాయి అంతర స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 22 – ప్రభాతవార్త:
ఈ నెల 24, 25 తేదీల్లో కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ఆవరణలో జిల్లాస్థాయి అంతర స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ నాగముని నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల నుంచి 9 పాలిటెక్నిక్ కాలేజీలు పాల్గొంటాయని అన్నారు. అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్ పోటీలు ఉంటాయని చెప్పారు.

## అయ్యప్పస్వామి దేవాలయంలో ఘనంగా పూజలు

నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త
స్థానిక నర్సంపేట పట్టణంలో అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో దేవాలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ్‌శంకర్‌గుప్తా నిర్వాహణలో 23వ మండల పూజలు 7వ రోజు కొనసాగాయి. దాతలు వంగేటి అశోక్‌కుమార్ నాగమణి, నిఖిల్ నికిత కుటుంబ సభ్యులతో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొడ్డ రవీందర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకర్‌రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, ఇరుకుల్ల వీరలింగం, వజినపల్లి వెంకటేశ్వర్లు, భూపతి లక్ష్మీనారాయణ, చింతల నిరంజన్, బండి వెంకన్న, ఆకుల ప్రభాకర్, దొడ్డ వేణు, మల్యాల రాజు, చెంచారావ్, భరత్, కళ్యాణరాముడు, గాన బృందం, డాక్టర్ సీతాల్ మిడిదొడ్డి బాబురావు, సాహూ, త్రీవారి, ఆలయ గుమస్తా, దేశి రాము, శ్రీధర్, గోపి లక్ష్మి, బృందం ఆలయ సిబ్బందితో పాటు దాతలు బంధుమిత్రులు, భక్తులు వందలు పైగా పాల్గొన్నారు.



# పనిచేయడం తప్ప మాటలు చెప్పలేదు

ప్రజలు నా ఊపిరి... ప్రజా సేవే నా ధ్యేయం

పాల్వంచ, కొత్తగూడెం జంట నగరాలుగా తీర్చిదిద్దుతా

అన్ని వర్గాల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

పట్టణాల అభివృద్ధి ఒక బీఆర్ఎస్‌కే సాధ్యం

పాల్వంచ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేసినా

బీఆర్ఎస్‌ను గెలిపిస్తే పథకాలు అందుతాయి

వనమాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

ఎన్నికల ప్రచారంలో వనమా, ఎడవల్లి

కొత్తగూడెం, నవంబర్ 22 – ప్రభాతవార్త:
నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేయడమే తప్ప ఏనాడు మోసపూరితపు మాయమాటలు చెప్పలేదని తనను ఆదరించి గెలిపించిన ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నానని, ఈ ఎన్నికల్లో సైతం తనను ఆదరించాలని వనమా వెంకటేశ్వరరావు ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పాల్వంచ పట్టణంలోని ఇందిరా కాలనీ, హమాలీ కాలనీ,వనమా కాలనీ, జయమ్మ కాలనీ, వికలాంగుల కాలనీ, శివనగర్, దమ్మపేట సెంటర్, అయ్యప్ప నగర్, నెహ్రూ నగర్, బాలాజీ నగర్, వెంకటేశ్వరరావు, హిల్స్ కాలనీ, కాంట్రాక్టర్స్ కాలనీలలో ప్రస్తుత ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజల కార్యక్రమాల్లో భాగంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన సభల్లో కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుతో పాటు రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణతో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల అభివృద్ధి కేసీఆర్ లక్ష్యమన్నారు. ఆ దిశగా అనేక పథకాలను ప్రవేశపెట్టి ఆర్థికంగా ప్రజలు ఎదిగేందుకు ఎంతగానో దోహదపడుతున్నారని అన్నారు. ఆ పథకాలు ప్రతీ ఇంటికి రావాలంటే తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడాలని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని అన్నారు. ఇతర పార్టీలు ఏవీ ప్రభుత్వాన్ని ఏరాప్రటు చేసిన కొత్తగూడెంలో గెలిచిన ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను రద్దు చేస్తారని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. పట్టణాల అభివృద్ధి ఒక బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. పాల్వంచ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని అన్నారు. అభివృద్ధి మరింత జరగాలంటే మూడోసారి కేసీఆర్ కావాలని, ఆ దిశగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా నియోజకవర్గం అభివృద్ధికి తనను గెలిపించి సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ కాలనీలకు వెళ్లిన వనామకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా హారతులు ఇచ్చి బ్రహ్మరథం పట్టారు.






# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలుచుకుంటాం

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే... దానికి తిరుగే లేదు

అందరం కలిసికట్టుగా పనిచేస్తున్నాం...

ఆరు గ్యారెంటీ పథకాలే హస్తంను గెలిపిస్తాయి

విలేఖరుల సమావేశంలో మాజీ ఎంపీ రేణుకా చౌదరి

పాల్వంచ, నవంబర్ 22 – ప్రభాతవార్త:
ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలుచుకుంటామని మాజీ ఎంపీ రేణుకా చౌదరి అన్నారు. బుధవారం పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... కొంత మంది కావాలని, కాంగ్రెస్ గెలుపును అడ్డుకునేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇదంతా నిజం కాదు. కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి ప్రజలంతా సిద్దంగా ఉన్నారు. కుటుంబ పాలనకు ఇక స్వస్తి పలకాలన్నారు. ఈ పదేళ్లు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. వందలు, వేల కోట్లను బూడిదలో పోసిన పన్నీరులా చేశారని, అంతా నాయకుల జేబుల్లో చేరిందన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కట్టించారు కానీ అందులో ఎలాంటి నాణ్యత లేకుండా నాసిరకంగా నిర్మించి అందులో కూడా తమకు నచ్చిన వారినే ఇచ్చారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య అన్నారు... అంతా తుస్సు అయిపోయింది. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేస్తామని చెప్పి ఆర్భాటంగా పనులు చేపట్టి అంతా మర్చిపోయారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలుచుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ పార్టీ కాదు... జాతీయ పార్టీ. కాంగ్రెస్‌చరిత్ర ఏంటో ప్రజలందరికీ తెలుసు. దొరల పాలనకు ఒక స్వస్తి పలకక తప్పదు. కొత్తగూడెంలో కూనంనేని సాంబశివరావు గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, రంగారావు, శంకర్ నాయక్, బిక్కసాని నాగేశ్వరరావు, కిషోర్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.



## తపాలా శాఖ ఆధ్వర్యంలో స్వచ్చతా భారత్,ప్రత్యేక పరిశుభ్రతా అవేర్నెస్ ప్రోగ్రాం 3.0



నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త
తపాలా శాఖ ఆధ్వర్యంలో బుధవారం నర్సంపేట పట్టణంలో స్వచ్ఛతా భారత్ కార్యక్రమం 3.0ను నిర్వహించి,ప్రజలకు పరిశుభ్రత మీద అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నర్సంపేట పోస్టల్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్ పిల్లలకు స్వచ్ఛతా భారత్ జన్ చేతన–జన్ ఆందోళన్ అంశం పైన వ్యాస రచన పోటీలను నిర్వహించారు.ఈ పోటీలో అత్యధికంగా స్టూడెంట్స్ ఉత్సాహంగా పాల్గొని తమ తమ ఆలోచనలను అద్భుతంగా వ్యాస రూపకంలో రూపొందించారు.ఈ స్వచ్చాతా భారత్ వ్యాస రచన పోటీలో మాస్టర్ యం.అన్వేష్, తొమ్మిదవ తరగతి విద్యార్థి ప్రథమ బహుమతి మరియు కుమారి కే.చందన తొమ్మిదవ తరగతి విద్యార్థి ద్వితీయ బహుమతి సాధించారు.ఈ సందర్భంగా నర్సంపేట పోస్టల్ ఇన్స్పెక్టర్ యస్.రమేష్ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటిస్తూ పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పోస్ట్ మాస్టర్ దార్ల రాజేందర్, మెయిల్ ఓవర్సిరబి అశోక్, విజ్‌డమ్ హైస్కూల్ డైరెక్టర్ జావేద్, అకాడమిక్ ఇంచార్జ్ నజీయ ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయులు బి.రవీందర్, యల్.రవీందర్, రియాజుద్దీన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదరించి గెలిపిస్తే కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా

**భూపాలపల్లి, నవంబర్22, ప్రభాతవార్త**

భూపాలపల్లి నియోజక వర్గ ఎంఎల్ఎగా ఆదరించి గెలిపిస్తే సింగరేణి గని కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు ప్రకటించారు. బుధవారం భూపాలపల్లి ఏరియా లోని కేటికే 1వ గనిలో ప్రచారం నిర్వహించి కార్మికులను కలసి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గుర్తింపు కార్మిక సంఘం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన అనంతరం సింగరేణిలో అధికార పార్టీ జోక్యం పెరిగిపోయిందని, సింగరేణికి సంబందించిన నిధులను ఇతర ప్రాంతాలకు మళ్లించటం జరిగిందని, కార్మికుల శ్రమతో వచ్చిన డబ్బును అధికార పార్టీ ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తుందని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన టీబీజీకేఎస్ నాయకులు కేవలం పైరవీలకు పరిమితం అయ్యారని, కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారని, ఈ విషయంలో కార్మికుల వారి పట్ల అసంతృప్తితో ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సింగరేణి సంస్థను ప్రక్షాళన చేసి ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా చూస్తామని, కార్మికులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. సింగరేణి కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సదూపాయం అందకపోవటంతో ఇతర ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఇందుకు సీఎం కేసీఆర్ విధానాలు కారణమని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు మార్పు



కోరుకుంటున్నారని, పదేళ్ల పాలనలో విసిగిపోయారని, ఈ సారి చేతి గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి, సింగరేణి మనుగడకు సహకరించాలని గండ్ర సత్యనారాయణరావు కోరారు. ఈ ప్రచారంలో ఏఐటియుసి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ ఉపాద్యక్షులు పసునూటి రాజేందర్, బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గురుకులంలో స్వయం పరిపాలన దినోత్సవం



**చెన్నారావుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త**

చెన్నారావుపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో బుదవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినీలు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో సంస్కృతిక పోటీలు నిర్వహించారు. బ

## సమాజీ సర్పంచ్‌కు నాయకుల పరామర్శ



**చెన్నారావుపేట, నవంబర్ 22, ప్రభాతవార్త**

మండలంలోని బోజర్వు గ్రామ మాజీ సర్పంచ్ సుందర్‌ను కాంగ్రెస్ నాయకులు బుదవారం పరామర్శించారు. సుందర్ తండ్రి గుగులోతు దస్రు అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో తండాకు చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాల్లర్పించారు. మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మంచాల సదయ్య, బిల్ల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈర్యనాయక్, బోజర్వు ఉపసర్పంచ్ కుసుమ సతీష్, నూకల సాంబరాజు, రమేష్, వెంకన్న, దర్మ తదితరులు పాల్గొన్నారు.

# అంతుపట్టని ఓటరు నాడి

**-అన్ని పార్టీల మీటింగులకు తరలివస్తున్న ప్రజలు**

**-అయోమయంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు**

**-జేబులు నింపుకుంటున్న చోటా నాయకులు**

**(పరకాల-ప్రభాతవార్త)**

నియోజకవర్గంలో ఏ పార్టీ నాయకులు మీటింగ్‌లు, రోడ్ షోలు, సమావేశాలు ఏర్పాటు చేసినా సభాస్థలి నిండిపోవడంతో ఆహా,ఓహో అనుకుంటూ వారి ఓట్లన్నీ తమకే పడతాయని అభ్యర్తులు భ్రమలో పడిపోతున్నారు.అతో ఓటర్లు వేరే పార్టీ సమావేశాలకు కూడా వెళుతుండటంతో భ్రమలు వదిలి తడబడటం నాయకుల వంతు అవుతుంది.దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు ఏ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు తమకు అభిస్తేయో తెలియక అయోమయంలో పడుతున్నారు.ముఖ్యంగా చోటా నాయకులకు గాలం వేస్తూ తాయిలాలు ముట్టజెబుతున్నారు.ఎవరికి వారే చోటా నాయకులను తమకు అనుకూలంగా తిప్పుకునే పనిలో హడావుడిగా కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు.గ్రామాల్లోని ఓటర్లు మాత్రం చోటా నాయకులపై అసమ్మతి పెరిగి వ్యతిరేక పరిస్థితులు నెలకొంటున్నాయి.దీంతో అభ్యర్థుల్లో ఆందోళన చోటుచేసుకుంటుంది.ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బంధు పథకాలు అగ్నికి ఆజ్యం పోసినట్లు దొరికిందే తడవుగా ప్రజలను పీడించుకుతినడంతో అధికార పార్టీకి ముచ్చెమటలు పడుతున్నాయి.అధికారాన్ని అడ్డం పెట్టుకొని కొందరు బడా నాయకులు సైతం ప్రతి పనిలోనూ కమీషన్లకు కక్కుర్తి పడిన దాఖలాలు ఉన్నాయి.పార్టీలోనే తిరుగుతూ వెన్నుపోటు పొడిచేందుకు సిద్దంగా ఉన్నారు.ముఖ్యంగా మండల స్థాయి నాయకులు ప్రదాన అభ్యర్థుల నుండి నగదు కాజేసేందుకు సిద్దంగా ఉన్నారు.మనకు ఆయా గ్రామాల్లో అంతా,ఇంతా మెజారిటీ వస్తుందని బురిడీ మాటలు చెప్పి అసంకల్పిత ఓటర్లను చూపించి భారీ మెజారిటీ తమదేనంటూ జేబులు నింపుకుంటున్నారు.మండల స్థాయి నాయకులకు ఏ నాయకునికి ఎంత ముట్టజెప్పాలో తెలియక డబ్బు ఇస్తే పరిస్థితి ఏమిటి,ఇవ్వకపోతే ఏమవుతుందనే సందేహంతో కొట్టుమిట్టాడుతున్నారు.తమ గెలుపు ఓటములపై ఏ మేరకు ప్రబావం చూపుతారనడంలో ప్రధాన అభ్యర్థులు ఆందోళనకర పరిస్థితిలో ఉన్నారనడంలో ఏ మాత్రం సందేహం లేదు.మండలంలో,గ్రామాల్లో పెత్తనం చేసే నాయకులు అభ్యర్థులు ఇచ్చిన పైకాన్ని ఓటర్లకు కొంత మాత్రమే పంచి మిగిలిన ధనాన్ని వెనకేసుకోవడంలో సిద్దహస్తులు.ఆయా గ్రామాల్లో నాయకులపై నేటికీ నమ్మకం కుదరక పోవడంతో ఆ ఓట్లు వ్యతిరేక ఓటుగా అధిక మొత్తంలో మళ్లించేందుకు ఓటర్లు సిద్దంగా ఉన్నారు.చేసిన తప్పులను సరిదిద్దుకోకుండా కాసుల కోసం కక్కుర్తి పడి నేటికీ ఆయా స్థాయి నాయకులు అదే పంథాలో వ్యవహరించడంతో వ్యతిరేక ఓటే వైపే మొగ్గుచూపే అవకాశాలు ఉన్నాయి.ఓటర్లు ఎన్నికల సమయానికి నాయకుల తప్పు ఒప్పులను కాచుకున్నప్పటికీ కాసులకు కక్కుర్తి పడ్డా తమ మనసులో ఎవరికి ఓటు వేయాలో మందే నిర్ణయించుకొని వారు తమ అమూల్యమైన ఓటు వేసేందుకు సిద్దపడటంతో ఓటర్ నాడి అభ్యర్థులకు అందని ద్రాక్షలాగ ఉండిపోయింది.ప్రదాన పార్టీల అభ్యర్థులు ఎవరు గెలిచినా నీతి,నిజాయితీగా అంకితభావంతో పనిచేస్తే రానున్న ఎన్నికల్లో ప్రజలు అవకాశాలు కల్పిస్తారనడంలో ఏ మాత్రం సందేహం లేదు.ఇకనైనా ప్రదాన పార్టీల అభ్యర్థులు మండల స్థాయి నాయకులను ఎంత దూరంగా ఉంచితే అంత మంచిదని చెబుతున్నారు.




## బక్కారావుపై దాడి పట్ల మండల బంద్



**మహాముత్తారం, నవంబర్22, ప్రభాతవార్త**

బక్కారావుపై బిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేయటం పట్ల నిరసన తెలుపుతూ బుధవారం మహాముత్తారం మండల బంద్‌కు పిలుపు ఇచ్చారు. కాంగ్రెస్ పిలుపు మేరకు మండల బంద్ సంపూర్ణంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రధాన అనుచరులు మంగళవారం మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బక్కారావుపై 30 మంది బిఆర్ఎస్ నాయకులు బౌతిక దాడి చేసి గాయపరచారని ఆరోపించారు. మంథని నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇటువంటి బౌతిక దాడులకు పాల్పడుతున్నారని, ఒకసారి బిఆర్ఎస్ అభ్యర్థిని ఎంఎల్ఎగా గెలిపిస్తే మంథని ప్రాంతం రౌడిరాజ్యంగా మారిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మంథని నియోజక వర్గంలో కాంగ్రెస్ జండా ఎగరటం ఖాయమని వారు పేర్కొన్నారు.

## రైతులు దళారులను నమ్మి పోసపోవద్దు



**మహాముత్తారం, నవంబర్22, ప్రభాతవార్త**

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఏటూరునాగారం జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి అన్నారు. మహాముత్తారం మండల కేంద్రంలోని నిమ్మగూడెం గ్రామంలో గిరిజన సహకార సంస్థ ఆద్వర్యంలో బుధవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు నేరుగా పండించిన వరి ధాన్యంను కల్లాల వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. మొదటి రకం 2203, రెండవ రకం 2183 ధర ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీసీసీ మేనేజర్ హరిలాల్, సేల్స్‌మెన్‌లు గావిడి పద్మ, సీతూనాయక్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురు చేరిక

**భూపాలపల్లి, నవంబర్22, ప్రభాతవార్త**

భూపాలపల్లి రూరల్ మండలం గొల్లబుద్దారం బీజేపీ గ్రామ కమిటీ అద్యక్షుడు గాదం దేవేందర్ ఆద్వర్యంలో 30 మంది బిఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి సమక్షంలో బుధవారం చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి గండ్ర జ్యోతి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పార్టీ అద్యక్షులు పిన్‌రెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సబ్బండ వర్గాల అభివృద్ధి

**-తెల్లరేషన్ కార్డుదారులకు 5లక్షల కేసీఆర్ బీమా**

**-400రూపాయలకే గ్యాస్ సిలిండర్**





**అశ్వాపురం,నవంబర్22,ప్రభాతవార్త**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలోని సబ్బండవర్గాల సంక్షేమం అభివృద్ధి నిరాటంకంగా కొనసాగిందని బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు.ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కళ్యాణపురం మిట్టగూడెం పిచుకలతండా పాయం మంగయ్యగుంపు పాములపల్లి బట్టీలగుంపు బట్టా మల్లయ్యగుంపు అణుశక్తినగర్ సుందరయ్య గుంపు పాములపల్లి ఎస్టీకాలనీ అమ్మగారిపల్లి కుమ్మరిగూడెం జగ్గారం జగ్గారం ఎస్సీకాలనీ మంచికంటినగర్ అమెర్దా సండ్రలబోడు చింతిర్యాలగూడెం చింతిర్యాల కాలనీ కట్టంవారిగూడెంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.మండలప్రజలు మహిళలు ఆయనకు పూలవర్షంతో ఘనస్వాగతం పలికారు.మండలంలోని పలు ఆలయాలలో రేగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలోని అన్నిగ్రామాలు సమగ్ర అభివృద్ధి చెందాయని,ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని,అభివృద్ధి సంక్షేమం కొనసాగేందుకు కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా ఆసరా పింఛన్లు రెట్టింపు చేస్తామని మహిళా సమాఖ్యలకు స్వంత భవనాలు అర్హులైన పేదమహిళలకు 400రూపాయలకే గ్యాస్ సిలిండర్ నియోజక వర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అందజేస్తామని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ ప్రధాన కార్యదరి ్శ మర్రి మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# పెన్షనర్స్‌కు అండగా ఉంటా : ఎమ్మెల్యే పొదెం

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:**

ఇంటింటికి ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్ సెంటర్‌లో ఉన్న తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులను భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సమస్యలను రిటైర్డ్ ఉద్యోగులు ఎమ్మెల్యే ముందు ఉంచారు. ఈసారి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తప్పకుండా పెన్షనర్ల సమస్యను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేయాలన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భద్రాచలం అధ్యక్షులు జి.భూషణ్‌రావు, కార్యదర్శి జి.వెంకన్న, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎంఎ ఖాదర్, అరకు మాజీ ఎమ్మెల్యే స్వామి, కాంగ్రెస్ టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ క్రీడాకారిణి ఎంపిక

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:**



ఈనెల 22, 23 తేదీలలో వరంగల్ కాకతీయ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించే యూనివర్సిటీ గేమ్స్‌లో భాగంగా నిర్వహించే పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన మామిడి భూమిక ఎంపికైనట్లు భద్రాద్రికొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారిణి మామిడి భూమిక భద్రాచలంలోని శ్రీ సాయి జూనియర్ డిగ్రీ కాలేజ్‌లో మొదటి సంవత్సరం బీఎస్సీ కంప్యూటర్స్ చదువుతూ, ప్రతిరోజు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన కోచ్ జివి రామిరెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ పొందేది. గతంలో కూడా జిల్లా స్థాయిలో జరిగినటువంటి డోర్నకల్ పోటీలలో, హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో బంగారు పతకాలు సాధించినట్లు కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. అంతేకాకుండా వచ్చే నెలలో 20 నుంచి 26 వరకు ముంబైలో జరిగే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు వెళ్లడానికి మంచి శిక్షణ ఇస్తున్నట్లు కోచ్ తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారిణి భూమికను పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి టీం, భద్రాచలం పట్టణ ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి అభినందించారు.

# న్యాయవాదుల సంక్షేమానికి రూ.వంద కోట్లు కేటాయించింది టీఆర్ఎస్

**- న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో వనమా, ఎంపీ వద్దిరాజు**





**కొత్తగూడెం, నవంబర్ 22 - ప్రభాతవార్త:**

న్యాయవాదుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.వంద కోట్లు కేటాయించిందని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తే న్యాయవాదుల సంక్షేమ నిధికి రూ.500 కోట్లకు పెంచుతామని వనమా వెంకటేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్రలు అన్నారు. కొత్తగూడెం కోర్టుల ఆవరణలోని బార్ అసోసియేషన్ హాల్‌లో జిల్లా న్యాయవాదులతో వారు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. న్యాయవాదులకు రూ.2 లక్షల హెల్త్ స్కీం తెచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వం అని, ఇప్పుడు తిరిగి అధికారంలోకి వస్తే హెల్త్ స్కీం రూ.5 లతక్షలకు పెంచుతామని, న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు కేటాయించడానికి దురదృష్టవశాత్తు మరణిస్తే ప్రభుత్వం నుంచి రూ.4 లక్షలు కేటాయించడానికి కృషి చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఏపీపీ పోస్టుల కోసం జీవో జారీ చేసి త్వరలో పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. ఇలా న్యాయవాదుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పడుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని వేళల్లో మీకు అందుబాటులో ఉండే నాకు మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటు వేయాలని న్యాయవాదులను కోరారు.

# కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి మోసపోవద్దు

**-పాలేరు అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ వెల్లడి**



**నేలకొండపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్తః**

అమలు కాని హామీలు ఇస్తున్న కాంగ్రేస్ వాళ్ళ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. బుధవారం మంగాపురంతండా, ముజ్జుగూడెం, నేలకొండపల్లి గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాలలో జరిగిన సభలలో కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ం జరిగే ఎన్నికలు లోకల్, నాన్‌లోకల్ మద్య జరుగుతున్న ఎన్నికలని ఆయన చెప్పారు. ఈ ఎన్నికలు పాలేరు నియోజకవర్గం భవిష్యత్‌ను నిర్ణయిస్తాయని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వాన్ని, తనను ప్రజలు మరొకసారి ఆశీర్వదించాలని ఆయన చెప్పారు. ఈసారి కేసిఆర్ ప్రభత్వం అధికారం లోకి రాగానే దళితుబంధు పథకంను పైలెట్ ప్రాజెక్టుగా పాలేరు నియోజకవర్గంలో దళితులు అందరికి అందే విధంగా అమలు చేస్తానని ఆయన చెప్పారు. పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు దీవించాలని, కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు తాళ్ళూరి జీవన్‌కుమార్, యాతాకుల భాస్కర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల రైతుబందు కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మంగాపురంతండా సర్పంచ్ భూక్య సుధాకర్, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, పట్టణ బిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, ఎస్‌కే.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# దొరను శాశ్వతంగా రాజకీయ సమాధి చేయాలి

**-పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**నేలకొండపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:** దొరను గడీలో బంధించి శాశ్వితంగా రాజకీయ సమాధి చేయాలని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్ది పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం గువ్వలగూడెం, ముజ్జుగూడెం, అనాసాగరం, కొత్తకొత్తూరు, తిరుమలాపురం, పైనంపల్లి, రామచంద్రాపురం, సుర్దేపల్లి, మంగ్రాజుపల్లి, చెన్నారం, బోదులబండ గ్రామాలలో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాలలో జరిగిన సభలలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణలో కేసిఆర్ ప్రజల సొమ్ము దోచుకుంటున్నాడని ఆయన చెప్పారు. రాభోయేది ఇందిరమ్మ రాజ్యం అని ఆయన చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తుందని ఆయన చెప్పారు. కేసిఆర్ దోపిడీని రోజు ప్రశ్నిస్తున్నామని ఆయన చెప్పారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంతరెడ్డిని, తనను ఓడించడానికి డబ్బుల సంచులు పంపిస్తున్నారని ఆయన చెప్పారు. ఆడబ్బును తీసుకుని ఓటు మాత్రం హస్తం గుర్తుకు వేసి తనను గెలిపించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, నలమల వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, చెరువు స్వర్ణ, వంగవేటి నాగేశ్వరరావు, రాజపుత్ర శ్రీనివాస సింగ్, మైసా శంకర్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, మామిడి వెంకన్న, జెర్రిపోతుల అంజని, బచ్చల కూరి నాగరాజు, కొమ్మూరి నరేష్, కడియాల శ్రీనివాసరావు, మంకెన వెంకటేశ్వరరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, పలువురు సర్పంచ్లు, ఎంపిటిసి మెంబర్లు పాల్గొన్నారు.







## హోం ఓటింగ్‌లో 107 మంది ఓటు వినియోగం

**-పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 22 :** పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బుధవారం 80 ఏళ్లపైబడిన వయో వృద్దులకు, దివ్యాంగులకు(పీడబ్ల్యూడీ) ఇంటి వద్దనే ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. పినపాక నియోజకవర్గంలో 108 మంది ఓటర్లు ఉండగా 107 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. పినపాక నియోజకవర్గంలో వయో వృద్దులు 54, దివ్యాంగులు 54 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 107 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అన్ని రాజకీయ పార్టీలకు సమాచారం అందజేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పటిష్టమైన భద్రత, విడియోగ్రఫీ నడుమ హోం ఓటింగ్‌కు ధరఖాస్తులు చేసుకున్న 80 సంవత్సరాలు పైబడిన వయో వృద్దులు, దివ్యాంగుల ఇంటికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పాలన ప్రజలకు శ్రీరామరక్ష

**- సాంబశివరావును అత్యధిక మెజార్టీతో గెలిపించండి**
**- కార్లు, సింహాలు మనకొద్దు... హస్తం, కంకికొడవలి ముద్దు**
**- దరణి దళితుల భూములను దోచుకుంది**
**- కొత్తగూడెం అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం**



**కొత్తగూడెం, నవంబర్ 22 – ప్రభాతవార్త:** కొత్తగూడెంలో బుధవారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం పట్టణంలో పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, సీపీఐ ఎంఎల్, టీజేఎస్, వైఎస్సార్ టీపీలు బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా పట్టణంలోని పెద్దబజార్‌లో నిర్వహించిన రోడ్‌షోలో మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి మాట్లాడుతూ... టీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అష్టకష్టాలు పడ్డారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన వనమా వెంకటేశ్వరరావు అనే బీసీ వ్యక్తిని నాయకుడిగా నిలబెట్టి ప్రజల పక్షాన అసెంబ్లీకి పంపానన్నారు. కానీ ఆయన అటు బీసీలను, కాంగ్రెస్ పార్టీని నయవంచన చేసి తన స్వార్ధ ప్రయోజనాల కోసం టీఆర్ఎస్ చెంతకు చేరి ఆస్తులు కూడబెట్టుకున్నారని అన్నారు. ఇదిలా ఉంటే ఆయన కుమారుడు నియోజకవర్గంలోని కుటుంబాలను కాలుస్తూ రాక్షసానందం పొందుతున్నాడని, ఇటువంటి నాయకులకు ఓటు వేసి మన బ్రతుకులను మనమే పాడు చేసుకోవద్దని, ప్రజలకు సూచించారు. మరో వ్యక్తి సింహంలా జూలు విరుచుకుంటూ ప్రజలపై అనేక దండయాత్రలు చేసిన సంఘటనలు 2014 నుంచి 2018 వరకు చూశామన్నారు. ఇవన్నీ అనుభవించిన కొత్తగూడెం ప్రజానీకానికి తెలుసు కూనంనేని సాంబశివరావు నిబద్దత, పట్టుదల నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే వ్యక్తిగా తనకు మీ గుండెల్లో చోటు ఉందని విషయం తెలిసిందేనని అన్నారు. నియోజకవర్గం అభివృద్ది కూనంనేనితోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, నాగ సీతారాములు, ఆంతోటి పాల్, తోట దేవీ ప్రసన్న, శంకర్ నాయక్, ఎస్కే సాబీర్‌పాషా, గెద్దాడ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాసరావు, హమాలీ సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, తరాల రాజు, మల్లయ్య, దళిత సంఘాల నాయకులు పూసపాటి శ్రీను, బొంకూరి పరమేష్, మందా హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ముస్లింల మద్ధతు

**-బీజేపీకి అండగా నిలిచే బీఆర్ఎస్‌ను ఓడించండి**
**-జమియతుల్ ఉలెమా-ఎ-హింద్ ధార్మిక పండితుల పిలుపు**

ప్రభాతవార్త, ఖమ్మం



ముస్లింలు అందరూ కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ మిత్రపక్షమైన సీపీఐ అభ్యర్ధులకు ఓట్లు వేసి గెలిపించాలని జమాయెతే ఉలేమా ఏ హింద్ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్దుల్ సత్తార్ పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మంలోని సీక్వెల్ రిసార్ట్స్ లో జరిగిన ఆ సంస్థ ఆతీనమయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించేందుకు బాగా ఆలోచించి అనేక సమావేశాల అనంతరం తమ సంస్థ కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్ధతు ఇవ్వాలని నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మౌలానా సయిద్ మహ్మద్ కాస్మి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఏఐసిసి నాయకులు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అబ్జర్వర్ ఆరిఫ్ నసీం అహ్మద్ మాట్లాడుతూ దేశంలో ఉన్న అసమానతలను పోగొట్టేందుకు ఐక్యతను కూడా రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర చాలా గొప్ప యాత్ర అని అన్నారు. ముస్లింల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కొన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని చెప్పుకుంటుందని, కానీ ఆ పార్టీ బీజేపీ చెప్పు చేతల్లో పనిచేస్తుందని ఆయన అన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ ఇవ్వగా దాన్ని 12 శాతానికి పెంచుతామని చెప్పిన కేసీఆర్ ఆ తరువాత ఉన్న నాలుగు శాతాన్ని మూడు శాతానికి కుదించారని ఆయన పేర్కొన్నారు.

సమావేశానికి హాజరైన ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆ సంస్థ నాయకులు, మత గురువులు ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం ఉమ్మడి జిల్లా, రాష్ట్రస్థాయి ధార్మిక పండితులు, నగరంలోని పలు మసీదుల ఇమామ్‌లు, ఖతిబ్‌లు, ప్రముఖ జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వారు ముందే ఓటేశారు !

**ఇంటి నుంచి ఓటు ప్రక్రియ షురూ**



**కరకగూడెం, ప్రభాతవార్త:** అసేంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో భాగంగా 80 ఏళ్ల వృద్దులు, దివ్యాంగులు ఇంటి నుంచే ఓటు వేసే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 27 వరకు ఇంటి నుంచి ఓటు వేసే వెసులుబాటు ను ఎన్నికల కమీషన్ కల్పించింది బుధ వారం కరకగూడెం మండలంలో అధికారలు ముందే ఎంపిక చేసిన వృద్ధుల ఇళ్లకు వెళ్లి ఎన్నికల అధికారి మండల డిప్యూటీ తాసీల్దార్ సంధ్యారాణి సమక్షంలో ఎన్నికల సిబ్బంది పినపాక నియోజకవర్గానికి చెందిన ఓటర్లు వృద్ధులు, వికలాంగులు 8 మంది ఓటర్లు కరకగూడెం, వెంకటాపురం, రఘునాధపాలెం. అనంతారం తథితర గ్రామాల్లో ఉన్నవారి ఇంటికి వెళ్లి ఓట్లు వేయించారు. రాష్ట్రంలో ఈ సదుపాయం కల్పించటం ఇది మొదటిసారి. దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఇటీవల కర్ణటక అంసేంబ్లీ ఎన్నికల్లో ఈ పద్దతి విజయవంతంగా వినియో గించారు. ఎన్నికల కమిషన్ నిబం ధలన ప్రకారం ఈ ఓటింగ్ ప్రక్రియ పకడ్బందీగా, గోప్యంగా జరగనుంది. ఈ ప్రక్రియను వీడియో తీశారు తరువాత వీటిని ఆర్ఓ ఆఫీసులో తరలించారు. కౌంటిగ్ రోజున మిగిలి ఓట్లతో కలిపి లెక్కిస్తారు. ఇంటి నుంచే ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్నవారికి అధికారులు ఇప్పటికే తేదీలను కేటాయి ంచారు రాజకీయ ప్రతి నిధులతోపాటు ఇద్దరు పోలింగ్ సిబ్బంది దరఖాస్తు చేసు కున్న వృద్దులు, దివ్యాంగుల ఓటర్ల ఇంటికివెళ్లి ఓటు సేకరిస్తున్నారు. ఈ సదుపాయం ఒక రకంగా పోస్టల్ బ్యాలట్ లాంటిదే..




## ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం

డా.కుమార స్వామి



**కరకగూడెం,ప్రభాతవార్త:**
పురాతన ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులు సైతం నయం చేయవచ్చని ఆయుర్వేద మందులతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యధికారి డాక్టర్ కుమార స్వామి పేర్కొన్నారు.కరకగూడెం మండలం కుర్నపల్లి గ్రామంలో ఉచిత వైద్యశిబిరం,అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టి చిట్కాలు పాటిస్తే రోగాలు దరిచేరవని,నిద్ర లేమితో ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని సూచించారు,ప్రతి దానికి ఇంగ్లిష్ మందులు వాడటం ద్వారా లివర్,కిడ్నీలాంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉందని సూచించారు.వందేళ్ల చరిత్ర కలిగిన ఆయుర్వేదంలో అనేక రుగ్మతులు రూపుమాపిన చరిత్ర ఆయుర్వేదానికి ఉందని ఆయన అన్నారు.అనంతరం ఈ వైద్య శిబిరంలో 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు..

## కుంకుమేశ్వరాలయంలో అన్నదానం



**పరకాల, నవంబర్ 22, ప్రభాతవార్త**
పరకాల పట్టణంలో ప్రసిద్ధ శ్రీ కుంకుమేశ్వర దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు.తెల్లవారు జామున ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిత్య అన్నదాన కార్యక్రమాల్లో భాగంగా బుధనవారం కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ వాస్తవ్యులు కూకట్ల నాగవైష్ణవి-కార్తీక్ దంపతులచే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అల్పాహార కార్యక్రమదాత పులిమాటి సరిత రమేష్ దంపతులు స్వామి వారి దర్శన అనంతరం భక్తులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకటయ్య, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీసత్యనారాయణ వ్రత పూజ



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 22 :**
మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని శ్రీపంచముఖ వేద గాయత్రీ మాత ఆలయం నందు కార్తీక మాస దశమి సందర్భంగా బుధవారం శ్రీరమాసహిత వీరవెంకటసత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి, స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మ కర్త అకినేపల్లి వసంతాచార్యులు, అర్చకులు అకినేపల్లి ప్రదీప్ శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ పరిశీలించిన డాక్టర్ నిషాంత్‌రావు



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 22 :**
మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపాలిటీలోని రాజుపేట, బాపనకుంట గ్రామాలతోపాటు పలు సబ్ సెంటర్లలో నిర్వహించిన వ్యాది నిరోధక టీకాల కార్యక్రమం డాక్టర్ నిషాంత్‌రావు పరిశీలించారు. సరైన సమయంలో టీకాలు వేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, రాధ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇంటి వద్దనే ఓటుహక్కు

ఎంపిడిఓ చంద్రశేఖర్

**పినపాక, నవంబర్ 21, ప్రభాతవార్త**



ఎన్నికల కమిషన్ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా నూతనంగా అర్హులైన దివ్యాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దనే ఓటువేసే సౌకర్యాన్ని కల్పించిందని ఎంపిడిఓ చంద్రశేఖర్ అన్నారు మండల పరిధిలో గల రెండు సెక్టార్లలో 12 మంది అర్హులైన ఓటర్లకు సంబంధించిన ఓటింగ్ ప్రక్రియ బుధవారం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, సెక్టార్ ఆఫీసర్లు ఎంపిఓ వెంకటేశ్వరరావు, ఎఇ ఆర్డబ్ల్యుఎస్ విజయ్ కృష్ణ, రెవెనూనయ ఇన్స్‌పెక్టర్లు వీరభద్రం, బాలకృష్ణ, పోలింగ్ బూత్ అధికారుల ఆధ్వర్యంలో రహస్య ఓటింగ్ ప్రక్రియను పూర్తి వీడియో గ్రఫీ రికార్డింగ్‌తో పూర్తి చేయడం జరిగిందని ఆయన అన్నారు.

## ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణ

పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 22 :**
ఎన్నికల నిర్వహణ ఏర్పాటులో భాగంగా ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సమక్షంలో నిర్వహించినట్లు పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలు అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ తహసీల్దార్ కార్యాలయంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు, ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ జనరల్ అబ్జర్వర్ ఎస్.హరికిషోర్ నిశితంగా పరిశీలించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిపించాలి

ప్రతి ఒక్కరు పొరపాట్లు లేకుండా చూడాలి

పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 22 :**
ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికలు సజావుగా జరిపించాలని పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. ఆయన బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల సిబ్బంది శిక్షణ శిబిరం సందర్శించి ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి ఈవీఎంలపై అవగాహనతోపాటు విధుల పట్ల పలు సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితిలో పొరపాట్లు జరగవద్దన్నారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికలు సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. అనంతరం శిక్షణకు హాజరైన వారితో అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఆర్వో కార్యాలయంను సందర్శించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు

**నర్సంపేట, నవంబర్ 22, ప్రభాతావర్త**
నర్సంపేట నియోజకవర్గ ఆర్వో కార్యాలయంను ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్ రెండవ సారి సందర్శించి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్శనలో భాగంగా ఎన్నికల వ్యయ పరిశీలన అధికారి మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు పొలిటికల్ పార్టీల వ్యయ వివరాలను నమోదు వివరాలు మరియు షాడో అబ్జర్వేషన్ రిజిష్టర్ వివరాలు తేడా ఉన్నాయి అయితే అట్టి ఖర్చుల వ్యత్యాసాన్ని నోటిసులు జారీ చేసి వివరాలను 48 గంటల్లోపు తెప్పించు కావాలని సహాయ వ్యయ పరిశీలకులు శ్రీనివాస్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీవ రావు, నర్సంపేట ఏ ఆర్వో విశ్వప్రసాద్, సహాయ ఎన్నికల పరిశీలకులు శ్రీనివాస్, వారి టీమ్ పాల్గొన్నారు.



## అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవు

**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**
ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం నిల్వంచిన అమ్మకాలు జరిపిన చటన ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ములుగు, భూపాలపల్లి సూపర్డెంట్ వేముల శ్రీనివాస్ హెచ్చరించారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో బుధవారం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటి నుండి నమోదైన కేసుల వివరాలు, స్వాధీనం చేసుకున్న మద్యం వివరాలు వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చినప్పుడు నుండి నేటి వరకు 120 కేసులో 52 మందిని అరెస్ట్ చేసి, సుమారు 1773 లీటర్ల మద్యం, 1842 లీటర్లబీరు, 1900 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని సుమారు 70 వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. అనంతరం ఎక్సైజ్ సూపర్డెంట్ ఆధ్వర్యంలో మంగపేట మండలంలోని మల్లూరు, నరసింహసాగర్, గ్రామాల్లో అకస్మాత్తుగా దాడులు నిర్వహించి ఆరు లీటర్ల మద్యం, ఐదు లీటర్ల బీర్లు స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ లింగా చారి, సిఐలు పకీర, రాజ సమ్మయ్య, ఎస్ఐ వెంకన్న, చందు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు షాక్..బిఆర్ఎస్‌లోకి 500మంది భారీగా వలసలు

*మిర్యాలగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని 29వ వార్డు బంగారుగడ్డకు చెందిన 500మంది మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు) అధ్వర్యంలో సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బిఅర్ఎస్‌లో చేరారు. బుధవారం పట్టణంలోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాల సైదా, 29 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముస్తాన్, షేక్. జమీర్, ఎండి చాంద్‌పాషా, ఖాదర్, దయాకర్‌రెడ్డి, జాని, నాగుల్, జావిద్, మదార్‌బీ, రేష్మా, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్‌తో సహా మొత్తం 500మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఅర్ఎస్‌లో చేరడంతో కాంగ్రెస్ పార్టీకి పట్టణంలో పెద్ద షాక్ తగినట్లైంది. బిఅర్ఎస్‌లో చేరిన వారందరికీ గులాభీ కండువాలు కప్పి స్వాగతించారు. కార్యాలయం ప్రాంగణమంతా కోలా హాలంగా మారింది. ఈ సందర్భంగా బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బిఅర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా



పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కౌన్సిలర్ కుర్రా చైతన్య, బిఅర్ఎస్ నాయకులు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, గోపాలకృష్ణ, లింగంపల్లి చిరంజీవి, రవికుమార్, నేరెళ్ల బక్కయ్య, కరీం, అసీం, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త*

మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన పరంగి పవిత్ర, దాసరి బిందు, నరవుల మమత, ఇరిగి అక్షర, గుత్తి శివకుమార్‌లు జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మల్లేష్‌యాదవ్‌లు బుధవారం తెలిపారు. ఈనెల 9న మనోహరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభచాటిన వీరు త్వరలో మస్తానాసాహిబ్ సంగూర్ పంజాబ్‌లో జరిగే 36వ నేషనల్ బేస్‌బాల్ పోటీల్లో తెలంగాణ తరుపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను జిల్లా ప్రధానకార్యదర్శి చిర్ర మల్లేష్, జేత్యా తండా గ్రామసర్పంచ్ పాశం నర్సింహ్మారెడ్డిలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శంకర్,స్వామి, కుమార్, మహేష్, పవన్, రవి, పిడి వరమ్మ, మౌనిక, శోభ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటతండా నుండి బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

*దామరచర్ల(మిర్యాలగూడ), నవంబర్ 22 ప్రభాతవార్త*



దామరచర్ల మండలం కొత్తపేటతండాకు చెందిన 25 కుటుంబాలు కాంగ్రెస్, సిపిఎం పార్టీలకు రాజీనామా చేసి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బిఅర్ఎస్‌లో చేరారు. బుధవారం పట్టణంలోని బిఅర్ఎస్ కార్లాయయంలో డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, గ్రామసర్పంచ్ శాంతిప్రకాష్‌నాయక్, ఉపసర్పంచ్ నాగునాయక్, గ్రామ బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సైదానాయక్‌ల అధ్వర్యంలో బిఅర్ఎస్‌లో చేరిన వారందరికి ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు గులాబీ కండువాలు కప్పి అహ్వానించారు. సమన్వయంతో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈనెల 30న జరిగే ఎన్నికలో కారు గుర్తుకు ఓటేసి, తనకు హ్యాట్రిక్ విజయాన్ని అందించడానికి తోడ్పడాలని కోరారు. బిఅర్ఎస్‌లో చేరిన వారిలో ధనావత్ శ్రీను, ధనావత్ రాజేందర్, ధనావత్ భద్రు, ధనావత్ సురేష్, ఇస్లావత్ గాసు, ఇస్లావత్ సోమా, రమావత్ బాలోజి తదితరులున్నారు.

# ఊరూరా సాగుతున్న బిఆర్ఎస్ ప్రచారం

**-సబ్బండ వర్గాల సంపూర్ణ మద్దతు**

**-మండల కోఆప్షన్ సభ్యుడు మౌలాలి**

*మాడ్గులపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను పొందిన సబ్బండ వర్గాల మద్దతు, సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోత భాస్కర్‌రావు నేతృత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయని మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి అన్నారు. మిర్యాలగూడ బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గెలుపుకోసం బుధవారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లలో సిఎం కెసిఆర్ చేసిన అభివృద్ధి, మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎమె ృల్యే నల్లమోతు భాస్కర్‌రావు నేతృత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, బిఆర్ఎస్ మెనిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్, బిజెపిల నుండి బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు..



*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో కాంగ్రెస్, బిజెపిలకు చెందిన సుమారు 200మంది కార్యకర్తలు బిఅర్ఎస్ పార్టీలో చేరారు. మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగట్ల లింగయ్యయాదవ్ అధ్వర్యంలో మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామానికి చెందిన 200మంది కార్యకర్తలు, పట్టణంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన 20మంది బిజెపి కార్యకర్తలు బిఅర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి వారిని భాస్కర్‌రావు సాధారంగా పార్టీలోకి అహ్వానించారు. బిఅర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ప్రధానకార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, తుమ్మల ఫణికుమార్, సజ్జల శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భాస్కర్‌రావును గెలిపించాలని ఇంటింటి ప్రచారం


*యాద్గార్‌పల్లి(మిర్యాలగూడరూరల్),నవంబర్ 22 ప్రభాతవార్త*



నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మిర్యాలగూడ సమగ్రాభివృద్దే ధ్యేయం పనిచేస్తున్న మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంఅర్‌పిఎస్ టిఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి రామాంజి సైదులుమాదిగ అన్నారు. బుధవారం ఎంఅర్‌పిఎస్ టిఎస్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు బిఅర్ఎస్‌కు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు గెలుపు కోసం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టినట్లు తెలిపారు. సబ్బండవర్గాల సంక్షేమం బిఅర్ఎస్ పాలనలో సాధ్యమవుతుందని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా భాస్కర్‌రావును గెలిపించాలన్నారు. అయన వెంట జిల్లా ప్రచారకార్యదర్శి పాలడుగు మహేష్, యూత్ అధ్యక్షులున్నారు.

# సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే సిఎం కెసిఆర్ రావాలి

*శాలిగౌరారం 22 ప్రభాతవార్త*



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాలంటే ముఖ్యమంత్రి కెసిఆర్ మరోసారి సిఎం కావాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం శాలిగౌరారం మండల పరిధిలోని తిరుమలరాయినిగూడెం గ్రామంలో తుంగతుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ మెనిఫెస్టోలో ఉన్నటువంటి పథకాలను ప్రజలకు వివరిస్తూ తన ప్రచారాన్ని కొనసాగించారు. ప్రజలు, కార్యకర్తలు ఆయన వెంట అధిక సంఖ్యలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌర వీరయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పడాల సత్తయ్య, మాజీ ఎంపిటిసి వడ్లకొండ భిక్షంగౌడ్, నాయకులు పడాల అంతయ్య, పడాల రాజు, చింతకాయల అంజయ్య, వాడపల్లి ఆంజనేయులు, వాడపల్లి శంకర్, వాడపల్లి జగన్, వాడపల్లి సైదులు, బండారు లింగయ్య, కూర వెంకన్న, కొండ రమేష్, చింతకాయల కిట్టు, చిలుకూరి నాగరాజు, ఉప్పరపోయిన శీను, గంధసిరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కిషోర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



*జాజిరెడ్డిగూడెం 22 ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ కోరారు. బుధవారం జాజిరెడ్డిగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిషోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కారు గుర్తుకు ఓటేసి రాష్ట్రంలో ముఖ్యమంత్రిని కెసిఆర్‌ను, తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల సోమిరెడ్డి, సర్పంచ్ కుంభం ఉషారాణి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పున్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, కుంభం నాగరాజు, మాదగాని యాదయ్య, లోడంగి నాగరాజు, నర్సింగ్ వెంకన్న, బొబ్బలి లక్ష్మమ్మ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం



**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి



మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## కడియంకే గౌడ సంఘాల సంపూర్ణ మద్దతు



**చిల్పూర్, నవంబరు 22 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలకేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో గౌడసంఘం నాయకులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కడియంకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వంలో కులవృత్తులను ప్రోత్సహిస్తు అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అని, నియోజకవర్గంలోని గౌడ కమ్యునటి హాల్‌కు నిధులు, రేణుకా ఎల్లమ్మ తల్ల ఆలయాల నిర్మాణానికి ఆర్థికసాయం, వ్యక్తిగత సమస్యల పరిష్కారం, విద్యార్థుల చదువులకోసం కడియం ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం ఇలా అనేక రకాలుగా నియోజకవర్గ గౌడ కులస్తులకు అండగా నిలిచిన ప్రజానాయకుడు కడియం శ్రీహరి అన్నారు. సమావేశంలో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం రాజు, జనగామ యాదగిరి, గణగోని రమేష్, మండల అధ్యక్షులు తాళ్లపల్లి జగన్నాథం, చిర్ర నాగరాజు, కంకటి రాజయ్య, తాళ్లపల్లి సంపత్, తాళ్లపల్లి సమ్మయ్య, గట్టురమేష్, రంగురమేష్, మాచర్ల ప్రవీణ్, జిల్లా, మండల కమిటీ, మండలంలోని అన్నిగ్రామాల గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం గ్రామంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు బడే నాగజ్యోతిని గెలిపించడం కోసం రామన్నగూడెం కార్య కర్తలు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా ముందుకు తీసుకువెళ్తూ ప్రతి గడపగడపకి కేసీఆర్ సంక్షేమ పథకాలు అన్ని వివరిస్తూ నాగజ్యోతిని అధిక మెజారిటీతో గెలిపించాలని, కంకణబద్ధులై ప్రచార కార్యక్రమాన్ని మొదలు పెట్టి ఇంటింటి ప్రచారం కొనసాగించారు.

## ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు



**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని ఎన్నికల సిబ్బందికి బుధవారం స్థానిక వ్యవసాయ కళాశాలలో శిక్షణా తరగతులు నిర్వహించారు. అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అదికారి పి రాంబాబు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్ ఎన్నికల సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ ఈనెల 30న జరుగు పోలింగ్ దృష్ట్యా చేయాల్సిన అంశాలపై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను ప్రతీ ఒక్కరూ క్షుణ్ణంగా చదివి అందులోని నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం జారీచేస్తున్న నిబంధనల, నియమాల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికల పట్ల నిర్లక్ష్యం వహించరాదని పేర్కొన్నారు. శిక్షణ పొందిన నాటినుండి పోలింగ్ ముగిసేంత వరకూ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విధులు నిర్వహించే వారికి అన్ని అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి 220 మంది సిబ్బంది హాజరు కావల్సి ఉండగా 217 మంది హాజరైనట్లు ఆర్‌ఓ తెలిపారు.

## తపాలా సేవలు ప్రతీ గ్రామానికి చేరేలా కృషి




**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త:**
దేశంలో ప్రతీ గ్రామానికి తపాలా సేవలు అందేలా కేంద్ర ప్రభుత్వం సామాజిక అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పాల్వంచ ఎస్‌డిఐపి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఉప తపాలా కార్యాలయంలో సిబ్బందితో జరిగిన తపాలా సామాజిక అభివృద్ధి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలతో పాటు ప్రతీపల్లె, ప్రతీ గడపకు తపాలా సేవలు అందేలా చూస్తున్నట్లు తెలిపారు. నేడు ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతీ పథకం తపాలాతో అనుసంధానం అవుతుందని ఇది శుభపరిణామం అని అన్నారు. దేశంలో తపాలా శాఖకు ఉన్న నెట్‌వర్క్ మరే శాఖకు లేదని తెలిపారు. పొదుపు పథకాలు, ఇంటివద్దనే పొదుపు ఖాతాల ప్రారంభం, సొమ్ముల చెల్లింపులు, ఇన్సూరెన్స్‌లు వంటి పథకాలతో తపాలా శాఖ బలోపేతం అవుతుందని అన్నారు. గ్రామీణ తపాలా సిబ్బంది వాటిని గ్రామ స్థాయిలో ప్రతీ ఇంటికి అందేలా పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పాల్వంచ మెయిల్‌వోర్‌సీర్ శేషు, ఎస్‌పిఎం శ్యామమహేంద్ర, అశ్వారావుపేటతో పాటు 17బ్రాంచ్ పోస్టాఫీసుల బిపిఎంలు, ఎబిపిఎంలు, జిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారంలో కాంగ్రెస్ జోరు



**హసన్‌పర్తి, ప్రభాతవార్త**
వర్ధన్నపేట నియోజకవర్గంలోని హసన్‌పర్తి మండల కేంద్రంలో ఇ ంటింటి ప్రచారం కాంగ్రెస్ కార్యకర్తలు జోరుగా నిర్వహించారు. 66వ డివిజన్‌లోని స్దానిక కాంగ్రెస్ నాయకులు నంద్యాల శెట్టిస్వామి, జన్ను రవీందర్, పుల్లా రవీందర్, బల్సుకురి శ్రీనివాస్, పోతురాజు ప్రభాకర్, అరెల్లి వెంకటస్వామి, మధు, గొర్రె కిరణ ్, కనపర్తి కిరణ ్, రామరాజుసతీష్ ఉన్నారు. డివిజన్‌లోని వివిధ కాలనీలో చెయ్యి గుర్తుకు వేటు వేయాలని ఓటర్లను అభ యర్ధించారు.




## కోటగిరి ఆధ్వర్యంలో వనసమారాధన 2వేల మందికి వనభోజనాలు



**దమ్మపేట రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త :**
కార్తీకమాసం వచ్చిందంటే చాలు, వనభోజనాలు, దేవాలయాలు, ప్రయాణాలు ఇలా భక్తులు ఈ కార్తీకమాసంలో భక్తి ప్రవత్తులతో సందడిచేస్తారు. దీనిలో భాగంగానే మండలంలోని గట్టుగూడెం ప్రాంతానికి చెందిన కోటగిరి సత్యంబాబు ఆధ్వర్యంలో ఘనంగా కార్తీకమాస వనసంతర్పణ జరిగింది. స్థానిక గట్టుగూడెం ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యంబాబు మాట్లాడుతూ తన అభిమాన నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరులో విజయకేతనం ఎగుర వేయాలని, అలాగే పొంగులేటి అనుచరులు కూడా రాజకీయంగా విజయసాధించాలని కోరుతూ వేలాది మందికి అన్నసంతర్పణ చేయడం జరిగిందన్నారు. ఐతే గత కార్తీక మాసంలో కూడా వనసంతర్పణ జరిపినప్పటికీ , ప్రస్తుత వనసంతర్ఫణ రాజకీయ ప్రాముఖ్యతను కలిగిఉన్నట్లు ప్రచారం కొనసాగింది. దీనిలో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. ఎన్నికలు జరుగుతన్న నేపధ్యంలో నా అభిమానులు, శ్రీనివాసరెడ్డి అనుచరులు నేను తలపెట్టిన వనభోజనాల కార్యక్రమంలో పాల్గొనడం విశేషంగా చెప్పవచ్చునన్నారు. కార్యక్రమంలో యరగొర్ల రాధాకృష్ణ, సాయిల నర్సింహారావు, రొయ్యల కుమార్, చిన్నశెట్టి యుగంధర్, కేబుల్ సుబ్బారావు, ఈశ్వర ప్రగడ భూషణ్ , తదితరులు పాల్గొన్నారు.

## 26న 9వ వార్షిక కార్తీక వన సమారాధన



**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న అతి పురాతన ఆలయం శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవస్థానంలో వన సమారాధనకు ఏర్పాట్లు చేస్తున్నారు. 9వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 26 ఆదివారం నాడు కార్తీక వన సమారాధన నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుండి కార్తీక మాస వన సమారాధన జరుగుతుందని చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు హాజరు కావాలని కోరారు. అయ్యప్ప, భవానీ దీక్ష దారులకు ప్రత్యేకంగా భిక్ష ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ పేర్కొంది.

## కేయూ నిర్దేశించిన ఫీజుల కంటే ఎక్కువ ఫీజులు వసూలు చేయకూడదు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 22 ప్రభాతవార్త :**
విశ్వవిద్యాలయ పరీక్షల విభ్భాగం నిర్దేశించిన పరీక్షా ఫీజుకంటే ఎక్కువ మొత్తం విద్యార్థుల నుంచి వసూలు చేయకూడదని కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. రెండురోజుల క్రితం ఇచ్చిన డిగ్రీ పరీక్షా ఫీజు నోటిఫికేషన్‌లో ప్రకటించిన దానికంటే ఎక్కువ మొత్తంలో విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, కళాశాల యాజమాన్యం యూనివర్సిటీ పీజు నోటిఫికేషన్‌ను విధిగా నోటీసు బోర్డులో ఉంచాలని ఆయన అన్నారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

అనంతగిరి ప్రభాతవార్త:



తెలంగాణ శబరిమలగా విర జిల్లుతున్న అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48 రోజుల పాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం 31వ రోజు నిర్విఘ్నం కొనసాగింది. బుధవారం దాతలు గా కోదాడ వాస్తవ్యులు వల్లాపురపు కాంతారావు, సాతులూరి మణి కుమార్, మిత్ర బృందంలు వ్యవ హరించారు. సుమారుగా 200 మంది అయ్యప్పలు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, వల్లాపురపు కాంతారావు, యరసాని రవి, డేగ హనుమంతు, అంతయ్య, చాకిరేల నరసింహరావు, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బొంత శ్రీనివాసరెడ్డికి ఘననివాళి

మునగాల ప్రభాతవార్త:



కామ్రేడ్ బొంత శ్రీనివాస్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం నరసింహుల గూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ.. సీపీఎం పార్టీ కార్యకర్తలు మనోధైర్యంతో ఉండాలని, పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధనలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి సింగిల్ విండో మాజీ చైర్మన్ బొంత విజయలక్ష్మి, గ్రామ మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, నందిపాటి శ్రీరాములు, మార వెంకట్‌రెడ్డి, మెంతబోయిన వీరస్వామి, ఉయ్యాల కొండయ్య, సోమపంగ శర్భందా, మారం ఉదయమ్మ, రాచకొండ మంగతాయి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ రోడ్‌షోకు భారీగా తరలిన జనం

మునగాల, ప్రభాతవార్త :

కోదాడ నియోజకవర్గంలో నిర్వహించే కేటీఆర్ రోడ్‌షోకు మునగాల మండలం కేంద్రం నుండి బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం భారీగా జనం తరలి వెళ్ళారు. ద్విచక్రవాహనాలపై ఆటోలు, ట్రాక్టర్‌లు, తదితర వాహనాల ద్వారా భారీ జనసమీకరణకు జై మల్లన్న అంటూ రోడ్ షోకు బాటపట్టారు. టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు టీ.రమేష్, కే.సత్యనారాయణ, ఉడుం కృష్ణ జెండా ఈ ర్యాలీని ముందుకు పంపారు. కోదాడ నియోజకవర్గంలో బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎల్.పీ రామయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, కుమార్, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీయులో వివిధ శాఖాధిపతుల నియామకం

నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

ఎంజియు ఇంజనీరింగ్ మరియు సైన్స్ కళాశాలల వివిధ శాఖలకు నూతన అధిపతులను నియమిస్తూ ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఉత్తర్వులు జారీ చేశారు.సైన్స్ కళాశాల బాటనీ విభాగం ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా డా॥కే.ప్రేమ్ సాగర్, ఇంజనీరింగ్ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ మరియు హ్యూమానిటీస్‌కు ఎం.రామచంద్రుడు, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌కు టీ.మౌనిక, మెకానికల్ ఇంజనీరింగ్‌కు కె.అశ్విని, కంప్యూ టర్ సైన్స్ ఇంజనీరింగ్ ఏ.రాజేశ్వరిలను నియమిస్తూ ఇంచార్జ్ రిజి స్ట్రార్ ఆచార్య అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు.వీరు ఆయా శాఖలకు రెండేళ్ళ పాటు అధిపతులుగా సేవలందించనున్నారు.ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుని విశ్వవిద్యాలయ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.



## సిపిఎం పోరాటంతోనే ఉచిత కరెంటు

చిట్యాల, నవంబర్ 22, ప్రభాతవార్త




అనేక పోరాటాలు, ఉద్యమాలు, నిరంతరం ప్రజల కోసం పనిచేసిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉందని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం చిట్యాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలక పక్షాలు రాజకీయాలను బ్రష్టు పట్టించాయని ధన ప్రభావంతో అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో అర్థం కాని పరిస్థితి నెలకొందని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు కొనసాగడం బాధాకరమన్నారు.ఉచిత కరెంటు ఇవ్వడం సిపిఎం పోరాట ఫలితమేనని సీతారాములు అన్నారు. బషీర్‌బాగ్ ఉదంతం అనంతరం ప్రభుత్వాలకు ఉచిత కరెంటు ఇవ్వాలని ధ్యాస వచ్చిందని పెన్షన్లు, ఇండ్ల స్థలాలు అనేక పోరాటాల ఫలితంగానే అవి పేదలకు దక్కాయని పేర్కొన్నారు. సీఎం తప్పుడు సంకేతాలు ఇవ్వడం సరికాదని నకిరేకల్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న సీఎం కేసీఆర్ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వడం సరైన పద్ధతి కాదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో సిపిఎం పార్టీ పోటీలో ఉన్నప్పటికీ లేదనడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రూరల్ కమిటీ కార్యదర్శి అరూరి శ్రీనివాసులు, శీలా రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డిని ఆశీర్వదించండి ... అభివృద్ధి చేస్తాడు

### - చల్లమల్ల కృష్ణారెడ్డి సతీమణి రజితరెడ్డి

మునుగోడు నవంబర్ 22 ప్రభాతవార్త



మునుగోడు బిజెపి పార్టీ ఎమె ్మల్యే అభ్యర్థి చల్లమల్ల కృష్ణారెడ్డిని ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాడని చలమల్ల కృష్ణారెడ్డి సతీమణి రజితరెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు మండల కేంద్రంలో గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూబిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వల్లనే మునుగోడు వెనుక బాటుకు గురైందన్నారు. మునుగోడు గడ్డపై పుట్టి మునుగోడు అభివృద్ధే లక్ష్యంగా నా భర్త కృష్ణారెడ్డి మునుగోడు ప్రజలకు సేవ చేయాలనే ధృక ్పథంతో రాజకీయాల్లోకి వచ్చారన్నారు.అందుకే మునుగోడు అభివృద్ధి కొరకు కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి చలమల్ల కృష్ణారెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు బొడ్డు నాగరాజుగౌడ్, సురిగి నరసింహగౌడ్, బొడిగె అశోక్, మాదగోని నరేందర్‌గౌడ్,ఏర్పుల క్రాంతికుమార్, పోలె వెంకటేశ్వర్లు, నేరటి మల్లేష్, రాజారాం, జీడిమడ్ల రమేష్, జిట్టకొని కృష్ణ, బక్క భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దాడిలో ఒకరికి గాయాలు

నడిగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంలో ఇరువర్గాల మధ్య జరిగిన దాడిలో ఒకరు తీవ్రంగా గాయపడినట్లు ఎస్ఐ ఎం. ఏడుకొండలు తెలిపారు. గ్రామానికి చెందిన గుంజ మురళి, ఆయన భార్యకు స్వల్ప వివాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో మురళి పల్లపు శ్రీనుపై ఆగ్రహించినట్లు ఎస్ఐ తెలిపారు. వీరబాబు మరి కొంత మంది మురళి, గుంజ ఎల్లయ్య, అచ్చమ్మలపై దాడి చేయగా యల్లయ్య తీవ్రంగా గాయపడినట్లు ఎస్ఐ తెలిపారు. చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. అచ్చమ్మ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మైనార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం

నడిగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త



కోదాడ బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ మైనార్టీ నాయకులు మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకులు ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత ్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతగానో కృషి చేసిందన్నారు. షాదీముబారక్, మైనార్టీ విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందన్నారు. మైనార్టీల సంక్షేమానికి రూ. 12 వేల కోట్లను కేటా యించిందన్నారు. ఎన్నికల్లో కోదాడలో బిఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలీల్, రఫీ, గౌస్, బుడే, దస్తగిరి, ఖాసిం, బడేటి చంద్రయ్య, బొల్లం శ్రీనివాస్, సుధాకర్, భోనగిరి ఉపేం దర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. చాకిరాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాంపల్లి భిక్షమళ్ల పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.

## అమరుల ఆశయాలు సాధించాలి

నడిగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త



స్థానిక సీపీఎం కార్యాలయంలో బుధవారం కామ్రేడ్ బొ ంత శ్రీనివాస్‌రెడ్డి వర్ధంతిని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ మాట్లాడుతూ మునగాల పరగణాలో సీపీఎం పటిష్టతకు ఎంతగానో కృషి చేశారని, ప్రజా సమస్యలపై శ్రీనివాసరెడ్డి రాజీలేని పోరాటాలు సాగించారన్నారు. అమరుల ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు యల్లయ్య, బ్రహ్మయ్య, వినోద్, ప్రవీణ్, సైదులు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ బహిరంగ సభకు భారీ ఎత్తు కదిలిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

అనంతగిరి ప్రభాతవార్త:

బుధవారం కోదాడలో జరిగిన కోదాడ నియోజకవర్గ ఎన్నికల ప్రచారం నిమ్మిత్తం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నికల ప్రచార సబలో అంనతగిరి మండలం వాయిలసింగవంర గ్రామం నుండి 650 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బైక్ ర్యాలీతో ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ రోడ్ షో కార్యక్రమంలో గ్రమా సర్పంచ్ బుర్రా రజిత, చిన వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, అనంతగిరి మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకన్న, మండల యూత్ కార్యదర్శి కంటు శ్రీకాంత్, మత్య సహకార సంఘం అధ్యక్షుడు కుంటు నాగార్జున, వార్డు సభ్యులు మన్నెం లింగయ్య, బొడ్డుపల్లి ప్రవీణ్, మేళ్ళచెర్వు గురవయ్య, ఉపసర్పంచ్ బుర్రా ప్రవంతి, పెద్ద గొల్ల వెంకన్న, గ్రమా బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బొర్రాయశ్వంత్, దేవులపల్లి నాగరాజు, బుర్రా సతీష్, కాకాని వెంకటేశ్వర్లు, గూడపూరి పున్నయ్య, కంటు చిన నాగేశ్వరరావు, నందిగాను శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ పాలనలో వ్యవసాయ కూలీలకు ఎలాంటి న్యాయం జరగలేదు



తుంగతుర్తి, నవంబర్ 22 ప్రభాతవార్త:

టిఆర్ఎస్ పాలనలో వ్యవసాయ కూలీలకు ఎలాంటి న్యాయం జరగలేదని జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు అన్నారు. బుధవారం తుంగతుర్తి మండలంలోని కొత్తగూడెం, వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి యువకులు, 50కుటుంబాల నుండి రాష్ట్ర నాయకులు శ్రీ తిరుమల ప్రగడ అనురాధకిషన్‌రావు గారి ఆధ్వర ్యంలో మల్లేపాక అవిలేను, చింతకుంట్ల మదుసూదన్, మల్లపాక వెంకన్న, కాసర్ల చిరంజీవి, కాసర్ల సుధాకర్, కాసర్ల సుదర్శన్, మల్లేపాక పరశురాములు, కాసర్ల అశోక్, మల్లేపాక మదు, కాసర్ల నాగరాజు, మల్లేపాక అశోక్, ఉప్పుల లింగన్న, జటంగి కృష్ణ, యువకులతో పాటు వారి కుటుంబాలు, తుంగతుర్తి మండల కేంద్రంలోని మరికొంత మంది యువకులు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రైతులు, యువత, పేదలకు ఏలాంటి న్యాయం జరగలేదన్నారు. 30లక్షల మంది నిరుద్యోగులు ఉంటే పదేళ్లలో ఎలాంటి నియమాకాలు జరప లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి బాలలక్ష్మి, తుంగతుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవర్ధన్, సూర్యాపేట జిల్లా సేవాదల్ యంగ్ బ్రిగేడ్ అధ్యక్షులు కాసార్ల గణేష్, తుంగతుర్తి నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నాల సృజన్, తుంగతుర్తి బ్లాక్ ప్రెసిడెంట్ పచ్చిపాల సుమతి, మద్దిరాల మండల్ మహిళా కా ం గ్రెస్ అధ్యక్షురాలు ఎల్లు స్వప్న, తుంగతుర్తి మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పులి సత్తెమ, తుంగతుర్తి కిసాన్ సెల్ అధ్యక్షులు మేడదుల వీరన్న, కొత్తగూడెం గ్రామశాఖ అధ్యక్షులు ఆవుల కొమిరెల్లి, గ్రామశాఖ ఉపాధ్యాక్షులు కామ నాగయ్య, కుంచం మైసయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జటంగి లింగమూర్తి, కాసార్ల రవి, చింతకుంట్ల రాంబాబు, కాసార్ల సైదులు, చింతకుంట్ల రంజిత్, మల్లెపాక వెంకన్న, మల్లెపాక సైదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుంగతుర్తి తెలంగాణ ప్రవేట్ టీచర్ల మద్దతు బిఆర్ఎస్‌కే : నియోజకవర్గ అధ్యక్షుడు గోపగాని లింగమూర్తి



తుంగతుర్తి, నవంబర్ 22 ప్రభాతవార్త:

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రైవేట్ టీచర్ల సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ పార్టీకే ఉంటుందని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని లింగమూర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మేరీ మదర్ పాఠశాలలో నిర్వహించిన విలేకర్ల సమవేశంలో మాట్లాడుతూ టిపిటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ షబ్బీర్ ఆలీ ఆదేశానుసారం పూర్తి మద్దతు బిఆర్ఎస్‌కు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చిన సందర్భంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున ్న ఉపాధ్యాయులకు 12నెలల వేతనాలతో పాటు ఈఎస్ఐ, ఈపిఎఫ్, హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ తదితర అంశాలపై సానుకూలంగా స్పందించడం జరిగిందని అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను గుర్తించి యుడైస్ ప్రకారం ప్రతి ఒక్కరికి ప్రతి నెల 25 కెజీల బియ్యం రూ.2వేల చొప్పున అందజేసి ఆదుకున్నారన్నారు. ఆ కృతజ్ఞతా భావంతోనే తుంగతుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ గెలుపు కోసం నియోజకవర్గంలోని ప్రైవేట్ టీచర్లు అందరూ కృషి చేయాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్క ప్రైవేట్ ఉపాధ్యాయుడు ఒక సైనికుడిలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి, నాగారం, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్, అర్వపల్లి, మండలాల అధ్యక్షులు వేణుగోపాలరావుచారి, మల్లేష్, యశ్వంత్, సురేష్, ఉపాధ్యాయులు నాగరాజు,సతీష్, నబి, వీరమల్లు, శంకరయ్య, సుకన్య, ఉమ, సంధ్య, అనిత, స్వప్న, అనిత తదితరులు పాల్గొన్నారు.

# మందుల సామేల్‌కు మద్దతు

## తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోదండరాం



తిరుమలగిరి 22 ప్రభాతవార్త

తెలంగాణ జన సమితి పార్టీ తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి మందుల సామేల్‌కు సంపూర్ణ మద్దతు అంది స్తున్నామని తెలంగాణ జన సమితి రాష్ట్రఅధ్యక్షులు కోదండరాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతుందని అన్నారు. చట్టం రాజ్యాంగం అనే ప్రమాణాలు లేకుండా అన్ని సంస్థలను బలహీనపరుస్తూ రాజ్యాధి కారాన్ని గుప్పిట్లో పెట్టుకోని రాచరిక పాలన కెసిఆర్ కొనసాగిస్తు న్నారని చెప్పారు. ఈ ప్రాంతంలో మూసి ఇసుక దోపిడీ భూమి సెటిల్ మెంట్లు ఒకే వ్యక్తికి కాంట్రాక్టర్లు అన్ని మనోళ్లకే ఇవ్వాలని ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో లక్ష కోట్లు ఖర్చు చేసిన కాంట్రాక్టర్లకు డబ్బులు చెందే విధంగా చేసి లక్షల అవినీతికి పాల్పడ్డారని అయిన అది కూలే దశకు చేరిందని చెప్పారు. దోపిడీ నిరంకుశ పాలన నిర్భంధం ఆగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత విద్య, వైద్యం, ఉద్యోగుల భర్తీ, చిన్న పరిశ్రమలు, రైతులకు ఆదాయ వనరులు, సాంప్రదాయ వృత్తులకు చేయూతనివ్వాలని కెసిఆర్ అవినీతిపై విచారణపై జరపాలని ప్రతిపాదనలు కూడా కాంగ్రెస్ నాయకుల ముందు పెట్టామని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇచ్చే బరకతు రాని పైసల కోసం ఆశపడి ప్రజలు మోసపోవద్దని కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సుంకరి జనార్ధన్, దుంపల కృష్ణారెడ్డి, కొండల్‌రెడ్డి, తిరుమని యాదగిరి, కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, దాచేపల్లి వెంకన్న, రోశయ్య, సోమయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాం వాహనం తనిఖీ



తిరుమలగిరి 22 ప్రభాతవార్త

శాసనసభ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని ఈదులపర్రె తండా సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి బృందం బుధవారం తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపకులు కోదండరాం వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జనగాం జిల్లా తిరుమలగిరి మండల కేంద్రం వైపు వెళ్తున్న వాహనాన్ని ఆపి పరిశీలించారు. ఈ తనిఖీలో ఎస్ఎస్‌టి టీం లీడర్ జాన్ మహ్మద్, వీరన్న, జమేదార్ రమేష్, తానిషా, సురేష్ తదితరులు ఉన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయండి



తిరుమలగిరి 22 ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామెల్ గెలుపు కోసం ఈ నెల 24న తిరుమలగిరి మండల కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దానిని విజయవంతం చేయాలని కర్ణాటక ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ నారాయణస్వామి కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకోచ్చిన ఆరు గ్యారంటీ పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని అన్నారు. రాష్ట్రంలో 75 నుండి 80 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. తుంగతుర్తి ప్రాంతంలో సాండ్. ల్యాండ్ మాఫియా నడుస్తుందని దానిని పారదోలడానికి ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామెల్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, గుడిపాటి నర్సయ్య, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, పాలకుర్తి రాజయ్య, దుంపట కృష్ణారెడ్డి, వై.నరేష్, తిరుమని యాదగిరి, కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడికి దేహశుద్ధి

కొండమల్లేపల్లి 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలో రాత్రి వేళ ఆరుబయట నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్, వాహనాలను తీసు కెళ్తున్నారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున స్థానిక పాతూరులో లింగం అనే యువకుడికి చెందిన ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లి పశువుల సంతలో ద్విచక్ర వాహనం నుంచి స్పేర్ పార్ట్స్ విప్పుతుండగా గమనించిన పలువురు ఆ యువకుడిని పట్టుకోని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసు లకు అప్పగించారు. ఈ విషయమై ఎస్ఐ వీరబాబును అడగగా విషయం దృష్టికి వచ్చిందని సదరు యువకుడిని విచారిస్తున్నామని తెలిపారు.

# శ్రీ యోగానంద లక్ష్మినరసింహా స్వామి దేవాలయంలో పూజలు చేసిన జడ్పీటిసి



జాజిరెడ్డిగూడెం 22 ప్రభాతవార్త

తుంగతుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని జడ్పీటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ కోరారు. బుధవారం అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మినరసింహా స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి అభివృద్ధి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌తోనే సాధ్యమని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం అర్వపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ సునిత రామ లింగయ్య, ఎంపిటిసి కనుకు పద్మ శ్రీనివాస్, నాయకులు కడారి నరేష్, పులిచెర్ల ప్రభాకర్, దావుల గోపాల్, బైరబోయిన పెద్దులు, పులిచెర్ల కృష్ణమూర్తి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పక్కా: మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 22:*

కాంగ్రెస్ పార్టీ పేదల అభ్యునతి కోసం అరు గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని హామీ ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమైందని మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీలో ప్రధాన వీధుల్లో గడప గడపకు, షాపు షాపుకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ది కుందూరు జైవీర్‌రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిపేస్టో చూసి బీఆర్ఎస్ నాయకుల గుండెల్లో రైల్లు పరిగెడుతున్నాయని, మేనిపేస్టోలో ప్రకటించిన ప్రతి పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తుందన్నారు. అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లిడర్ చింతల చంద్రారెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, అన్నెపాక శ్రీను, పిల్లి



అంజనేయులు, చెరుపల్లి ముత్యాలు, మజార్ మెయినుద్దీన్, పొదిల కృష్ణ, వెంపటి శ్రీను, చల్లా మట్టారెడ్డి, సైదులు, నరేందర్, పాంపాటి శ్రీను, నెర్మటి వెంకట్‌రెడ్డి, అన్వర్, నర్సిరెడ్డి, రాజు, ఏసురాజు, చిననారాయణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం

## ...కుటుంబ సభ్యుల ప్రచారం

*నాంపల్లి,22నవంబర్,ప్రభాతవార్త:*

మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం ఆయన కుటుంబ సభ్యులు మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కూసుకుంట్ల ప్రభాకార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి కూసుకుంట్ల అరుణ, కోడలు రమ్య, కూతురు స్రవంతి మంగల బిఆర్ఎస్ నాయకులతో కలిసి బుధవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం అభివృద్ధి మరింతగా అభివృద్ధి చెందాలంటే ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేసే ప్రభాకర్‌రెడ్డిని కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రశేశపెట్టిన మేనిఫెస్టోను వివరిస్తూ , కెసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసి సంక్షేమ పథకాలు అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



కుంభం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఏదుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి, ఇట్ట వెంకట్‌రెడ్డి,పాలక వర్గ సభ్యులు, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు ,మహిళలు ,యువత ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి ముష్టిపల్లి సర్పంచ్

*నాంపల్లి,22నవంబర్,ప్రభాతవార్త:*



మునుగోడు నియోజకవర్గం ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ గుండాల అంజయ్య , ఎంపిటిసి రామావత్ బుజ్జి చందులాల్‌లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా బుధవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో కెటిఆర్ రోడ్‌షోను సైతం లెక్కచేయకుండా కీలక వ్యక్తులు కాంగ్రెస్ పార్టీలోకి రావడం శుభపరిణామం అన్నారు. మాజి వైస్ ఎంపిపి బొల్లంపల్లి విష్ణుమూర్తి, సాయిలు, నల్లగాసు వెంకటయ్య,జక్కుల మల్లయ్య, ముష్టిపల్లి సురేష్, కిరణ్ ,రాములు, నల్లగంటి శ్రీను, కృష్ణయ్య, నారోజు మల్లయ్య, పిల్లి వెంకటయ్య, దాసరి కృష్ణయ్య, రవి,రాములు, ఆర్ఎంపి వెంకటయ్య, ఎరుకల యాదయ్య, మారయ్య, రామావత్ పోలి, సక్రు, అతిరం, పాండు, మంగ్య, లచ్చిరాం సాగర్, చందులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ప్రతి నాయకునికి రాజగోపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

*మర్రిగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త*



మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామంలో బుధవారం వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపిపి అనంతరాజుగౌడ్ ఆధ్వర్యంలో మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర భ్ంగా ప్రభాకర్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మానుపాటి నర్సింహ, గొట్టిముక్కల ముత్యాలు, కొప్పుల నారాయణరెడ్డి, గుండ్ల శంకర్, దామర మల్లేష్, పోలే మల్లయ్య, తిరుమని వెంకటేష్, మోలగోని శ్రీశైలం, చాపల రామస్వామి, ఏర్పుల నర్సింహ, ఏర్పుల వెంకటేశ్వర్లు, ఏర్పుల నరేందర్, హరీష్, తిప్పర్తి శ్రీరాములు, పగిళ్ల భిక్షమయ్య, ఏర్పుల యాదయ్య, గిరి, సైదులు, నరసింహ, శ్రీశైలం, శ్రీకాంత్, మానుపాటి వెంకటయ్య, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించండి

## ...రాజగోపాల్‌రెడ్డి కోడలు తారుణ్య ఇంటింటి ప్రచారం

*చండూరు,22,నవంబర్,ప్రభాతవార్త:*

కాంగ్రెస్‌కు ఓటు వేసి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోడలు తారుణ్య చండూరు మున్సిపాలిటీలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోడి శ్రీనివాసులు, సంకోజు బ్రహ్మం,తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిలో చేరికలు

*నాంపల్లి,22నవంబర్,ప్రభాతవార్త:*



నాంపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఆయా పార్టీలను వీడి బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. పార్టీలో చేరినవారిలో వట్టికోటి శంకర్,పచ్చిపాల లోకయ్య, గోపు రాజు, వట్టికోటి యాదయ్య, గోపు సాయి, ఉడుత శంకర్, బుషిపాక నగేష్‌లు ఉన్నారు.

# అవ్వా మా నాన్నను గెలిపించు : పైళ్ల మాన్వితారెడ్డి

*బీబీనగర్, నవంబర్ 22 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం జమీలాపేట, రాయరావుపేట, జైనపల్లి, మహదేవపూర్ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపుని కాంక్షిస్తూ బుధవారం ఆయన కుమార్తె పైళ్ల మాన్వితారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియొజకవర్గాన్ని రంగాల్లో అభివృద్ధి పర్చిన నాన్న పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నాని ధైర్యం చెప్పే ఆదుకునే వ్యక్తి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. పది సం.రాల నుంచి చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓటు వేసిన గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి యర్కల విజయలక్ష్మీ, పాండురంగన్ గౌడ్, సర్పంచులు కొమ్మిడి ప్రేమలత సుభాష్‌రెడ్డి, బొర్ర సంతోష రమేష్, దేవరకొండ వేణుగోపాల్ తదితరులున్నారు.

# కెటిఆర్ రోడ్‌షోకు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

*చండూరు,22,నవంబర్,ప్రభాతవార్త:*



బుధవారం చౌటుప్పల్‌లో నిర్వహించిన మంత్రి కెటిఆర్ రోడ్‌షో కార్యక్రమానికి చండూరు మున్సిపాలిటీలో గల 8వ వార్డు నుండి పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో చౌటుప్పల్ చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సంగెపు శ్రీనివాసులు, గండూరి నగేష్,దోటి చంద్రశేఖర్,భీమనపల్లి ముత్యం, భూతరాజు వెంకన్న, చెరుకు నాగరాజు, కారింగు మల్లేష్, బొమ్మకంటి శ్రీనివాస్,సంగేపు సతీష్,చిట్టిమల్ల రవి, దోటి నాగరాజు, కారింగు గణేష్, శివ,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిక

*చండూరు,22,నవంబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీలోగల రెండవ వార్డుకు చెందిన పలువురు యువకులు బుధవారం మునుగోడు భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోడ ఆంజనేయులు గౌడ్, కోమటి వీరేశం, పందుల సత్యంగౌడ్, తడకమల శ్రీధర్, సయ్యద్ జావిద్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరినవారిలో బుష్పాక నగేష్, మస్క శివ, అన్నపర్తి శ్రీకాంత్, దయాకర్, బుష్పాక ప్రణీత్, దుబ్బ ఉపేందర్, గణేష్, మహ్మద్ మేరాజ్, మేతరి ఆకాష్, కనగోని శ్రీకాంత్, అన్నపర్తి మల్లేశం, రాపోలు సత్తయ్య ,తదితరులు ఉన్నారు.

# టెండర్ ప్రక్రియపై ప్రతిష్ఠంభన

**తక్కువ కోడ్ చేసిన వారికి అవకాశమిస్తారా**
**ఆయిల్‌ఫెడ్ నియమావళికి ప్రమాణమేమి**
**అశ్వారావుపేటలో ఎల్-I బిడ్డర్ నిరసన**
**డబ్బు ఆదా చేయాలంటున్న రైతు సంఘాలు**
**అంతా పారదర్శకమే అంటున్న ఫెడరేషన్**



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

తెలంగాణా నూనెగింజల సమాఖ్యలో ప్రతీదీ చర్చనీయాంశమే అవుతుంది. ఈ సాంప్రదాయం ఈనాటికి కాదు. విజయవర్ధిని ఆయిల్స్ కాలం నుంచీ ఇప్పటివరకూ జరిగిన సమస్త పరిణా మాలను నిశితంగా గమనించిన వారందరికీ ఈ విషయం కొత్తేమీ కాదు. ఆ క్రమంలోనే "సిద్దిపేట" పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం పిలిచిన టెండర్ల ప్రక్రియలోనూ ప్రతిష్ఠంభన కొనసాగుతున్నది. ఇదేదో కార్పొరేట్ కంపెనీల సమస్య అయిఉంటే.,అది పత్రికల్లో వార్తకు అర్హత పొంది ఉండేది కాదు. ఇదంతా పామా యిల్ రైతుల దశాబ్దాల కష్టార్జితపు సొమ్ముల వ్యవహారం. పైగా టిఎస్ ఆయిల్‌ఫెడ్ అనేది పబ్లిక్‌రంగ సంస్థ అనేది ఈ సందర్భంగా నొక్కి చెప్పాలి. సరే విషయంలోకి వస్తే అసలు ఏం జరిగిందో పరిశీలిద్దాం.

**టెండర్ ఫలితాల్లో ప్రతిష్ఠంభన :**

గంటకు 30టన్నుల గానుగ సామర్థ్యంతో అక్కడ పామాయిల్ ఫ్యాక్టరీ పెట్టడానికి సమాఖ్య సంకల్పించింది. ఇందులో 180 రకాల ఐటెమ్స్ ఉంటాయి. తదనుగుణంగా "ఇ-టెండర్ నోటీస్ నెంబర్: పిఅండ్‌పి/మెక్- వర్క్-నర్మెట్ట/664/ 23-24 తేది: 27.09.2023" ప్రకారం గ్లోబల్ టెండర్‌ని పిలిచారు. "కెమికల్ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)-ప్రీయునిక్-జాఫ్రో ఇంజనీ రింగ్ ప్రైవేట్ లిమిటెడ్-టెనార్" అనే నాల్గు కంపెనీలు టెండర్ ప్రక్రియలో పాల్గొన్నాయి. కాగా ప్రీయునిక్-జాఫ్రో-టెనార్ లకు టెక్నికల్.,కమర్షియల్ ఈ రెండు విభాగాల్లోనూ అర్హత దక్కింది. జాఫ్రో కంపెనీ వారు రూ.100.34 కోట్లు.,ప్రీయునిక్ వారు రూ.114.25కోట్లు., టెనార్ రూ.136.36 కోట్లకు ప్రతిపాదించారు. అంటే అందరికంటే ఇందులో జాఫ్రో వారు అత్యల్పంగా రూ.100.34కోట్లకు కోడ్ చేసి "ఎల్-1" గా నిలిచారు. తదుపరి హైఎస్ట్‌లో రూ.14కోట్ల దాకా అధికంగా ప్రీయునిక్ రెండో స్థానంలో "ఎల్-2" గా బిడ్డింగ్‌లో ఉన్నది. కాబట్టి రూ.14కోట్ల తక్కువకి ఎవరైతే జాఫ్రో కోడ్‌చేశారో వారికి టెండర్ ఖరారు చేయాల్సి ఉన్నది.

**జాప్యానికి కారణాలేమిటి ?**

పైన చెప్పిన దశ దాటి రోజులు గడుస్తున్నా ఏకారణం చేతనో టిఎస్ ఆయిల్‌ఫెడ్ టెండర్‌ని ఫైనల్ చేయలేదు. ఈ క్రమంలో తక్కువ రేట్లకు ముందుకొచ్చిన జాఫ్రో మేనేజింగ్ డైరెక్టర్ మహేష్‌జనార్ధన్ 14.11.2023 తేదీన ఫెడరేషన్ పెద్దలకు మెయిల్ చేసి.,జాప్యానికి కారణమడిగారు. జవాబు లేకపోవడంతో తిరిగి 18.11.2023న మరో మెయిల్ పెట్టారు. దీంతో నూనెగింజల సమాఖ్య స్పందించింది. ఓవరాల్ టెక్నికల్-కమర్షియల్ స్కోర్‌లను నిర్ధారిస్తూ అత్యధిక ధరను కోడ్‌చేసిన ప్రీయునిక్ వారి స్కోర్‌ని 74.00 గాను.,ఫెడరేషన్‌కి ఏకంగా రూ.14కోట్లను ఆదా చేసేందుకు సిద్ధపడ్డ జాఫ్రో వారికి 65.00 పాయింట్లుగాను.,చివర్లో ఉన్న టెనార్‌కి 38.00 పాయింట్లుగాను నిర్ధారిస్తూ అసలు విషయాన్ని బయటపెట్టారు. అంటే రూ.14కోట్లు ఆదా చేస్తామని ముందుకొచ్చిన జాఫ్రోకన్నా.,రూ.114.25కోట్లను కోడ్ చేసిన కంపెనీకే ఈ పాయింట్లలో పెద్దపీట వేయడంతో ప్రతిష్ఠంభన మొదలయింది. నిజానికి టెండర్ ప్రక్రియ ప్రారంభదశలో కేవలం " 5 పాయింట్ల పారామీటర్స్" మాత్రమే అడిగారని, తీరా తంతు అంతా పూర్తయ్యాక కొత్తగా 6 వ పాయింట్‌ని జోడించి.,టెక్నికల్ ఎవాల్యూయేషన్ పేరుతో ఇలా స్కోర్‌ని తగ్గించడానికి ప్రమాణమేమిటో తెలియడంలేదని కంపెనీ ప్రతినిధులు ప్రబావార్త వద్ద వాపోయారు. తమ నెట్ గ్రోత్ రూ.26కోట్లు కాగా.,అత్యధికంగా కోడ్‌చేసిన వారిది రూ.17 కోట్లు మాత్రమేనని వారు వివరించారు. అంతే కాకుండా ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ (ఓఅండ్‌ఎం) లో తమకు అనుభవం లేదంటూ మరో అభ్యంతరం పెడుతున్నారని, తమకన్నా వెనుకబడి ఉన్నవారికి కేవలం ఒకటిరెండు పామాయిల్ ఫ్యాక్టరీల నిర్మాణ అనుభవం మాత్రమే ఉన్నదని, తమకు ఈ విషయంలో చాలా అధికమైన సర్వీస్ ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. పైగా ఓఅండ్‌ఎం అనేది ప్రిస్క్రైబ్డ్ డిజైన్ మాత్రమేనని, ఇందులో ప్రత్యేకించిన నైపుణ్యత (స్పెషలైజేషన్)అవసరం లేదని చెబుతున్నారు. ఇలాంటి సాంకేతిక అర్హతలెన్నో తమకు ఉన్నందున తక్షణం ఫలితాలు వెల్లడించాలని, లేకపోతే న్యాయపోరాటం సాగిస్తామని కంపెనీ ప్రతినిధులు స్పష్టంచేశారు. టెక్నికల్ ఎవాల్యూ షన్ ఛాప్టర్‌లోని 6 పాయింట్ మీద స్పష్టతను కోర్టులోనే తేల్చుకుంటామన్నారు. మంగళవారం నాడు అశ్వారావుపేట సందర్శనకు వచ్చిన జనరల్ మేనేజర్ టి.సుధాకరరెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంతరెడ్డి లను వారు కలిపి తమ నిరసనను కూడా వ్యక్తం చేయడం గమనార్హం.

**తక్కువ కోడ్ చేసినవారికే టెండర్ : ఛైర్మెన్ కృష్ణారెడ్డి**

దీనిపై టిఎస్ ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎవరైతే తక్కువ ధరను కోడ్ చేస్తారో వారికి మాత్రమే ఫ్యాక్టరీ నిర్మాణ బాధ్యతను అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఇందులో మరో వాదనకు తావులేదని, తెలియక ఎవరైనా మాట్లాడితే అది నిజం కాదని ధృవీకరించారు.

**ప్రీనిక్ దారిలోకొచ్చింది :ప్పిఎం శ్రీకాంతరెడ్డి**

ఐతే ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంతరెడ్డి చెబుతున్నది మరోలా ఉన్నది. ఎవరైతే అధికంగా రూ.114కోట్ల చిల్లరకు కోడ్ చేశారో.,వారు కూడా టెండర్ ప్రక్రియ మొత్తం పూర్తయ్యాక దారిలోకి వచ్చారన్నారు. తాము కూడా జాఫ్రోవారి మాదిరిగానే రూ.100 కోట్లకు చేసిపెడతామని చెబుతున్నారని, పైగా జాఫ్రోకి అనుభవం- సాంకేతిక స్కోర్ వంటి అంశాల్లో కాస్త వెనకబాటుతనముందన్నారు. ఈ సందర్భంగా మరో అనుమానం కలుగుతుంది. టెండర్ ప్రక్రియ ముగిసి "కమర్షియల్ ఓపెనింగ్" ఐపోయాక కూడా తిరిగి "నెగోషియేట్" చేయవచ్చా అనేది మాత్రం కొత్త అనుమానాలకు తెరలేపుతున్నది.

**రైతు డబ్బుని ఆదా చేయాలి :**

ఈ ప్రతిష్ఠంభన నేపథ్యంలో రైతు సంఘ ప్రముఖులు తుంబూరు మహేశ్వరరెడ్డి, దారా.తాతారావులు స్పందించారు. తక్కువకి కోడ్ చేసిన కంపెనీ వారిని ఏవో సాంకేతిక సాకులు పెట్టి పక్కనపెడితే రూ.14కోట్ల రైతు ధనం వృధా అవుతుందని, ఆమాటకొస్తే "టెక్నికల్ ఓపెనింగ్ స్టేజ్‌లోనే" వారిని డిస్క్వాలిఫై చేయకుండా, కమర్షియల్ దాకా తెచ్చారని, అందువల్ల పెద్దమనసుతో ఫెడరేషన్ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని వారు మేనేజ్‌మెంట్‌కి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ కమీషనర్‌కి కూడా లేఖను పంపుతున్నారు. ఏకంపెనీ అనేది రైతుకు అవసరం లేదని, ఎక్కడ సొమ్ములు ఆదా అయితే అక్కడే పనిచేయించాలన్నారు.

# పోలింగ్ నిర్వహణకు యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలి



**- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 22 - ప్రభాతవార్త:**

పోలింగ్ ప్రక్రియకు నిర్వహణకు యంత్రాంగం సన్నద్ధంగా ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారరు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో సాధారణ పరిశీలకులు కమల్ కిషోర్, గణేష్, హరికిషోర్, వ్యయ పరిశీలకులు అజయ్ లాల్‌చంద్ సోనేజీ, సంజీబఖ్‌కుమార్ పాల్, పోలీస్ పరిశీలకులు స్వపన్ సర్కార్, జయంత్‌సింగ్‌లతో పోలింగ్, లెక్కింపు ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టుల్లో పటిష్ట బందోబస్తు కొనసాగించాలని అన్నారు. నియోజకవర్గాల వారీగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు, స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లపై చర్చించారు. ప్రత్యేక బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రతీ ఒక్కరూ నిర్భయంగా ఓటుహక్కు వినియోగానికి అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో వీల్‌ఛైర్ల ఏర్పాటు బాధ్యతలను కార్యదర్శులకు అప్పగించినట్లు చెప్పారు. ఓటరు స్లిప్పులు పంపిణీతో పాటు ఎన్నికల్లో అక్రమాలు నియంత్రణకు ప్రజలు ఏ విధంగా ఫిర్యాదు చేయాలో తెలియజేసే సీ విజిల్‌యాప్ కరపత్రాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

## ఫెసిలిటేషన్ కేంద్రాల్లో సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి



ఫెసిలిటేషన్ కేంద్రాల్లో సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌లు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటుపై బుధవారం సాయంత్రం రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్లు పూర్తి చేస్తున్నామని, పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఆయా నియోజకవర్గాల్లో ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్న ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బానయలెట్లు వేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మన జిల్లా నుంచి ఇతర జిల్లాలకు 3575, ఇతర జిల్లాలనుంచి మన జిల్లాకు 1410 మంది పోస్టల్ బ్యాలెట్లు వచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, రాంబాబు, మంగీలాల్, శిరీష, కార్తీక్‌లు పాల్గొన్నారు.



# విద్యార్థుల హాజరుశాతాన్ని ఆన్‌లైన్‌లో పంపాలి

**-డీఈవో వెంకటేశ్వరాచారి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేసి పంపాలని డీఈవో వెంకటేశ్వరాచారి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. దుమ్ముగూడెం విద్యా వనరుల కేంద్రాన్ని డీఈవో బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడితో మాట్లాడుతూ .. విద్యార్థులకు సబ్జెక్టు వారీ బోధనపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని విద్యార్థులు హాజరుశాతం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యావనరుల కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం జడ్పీహెచ్‌సీ ప్రధానోపాధ్యాయుడు ఏ.వీ.రామారావు, నర్సాపురం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారు.